సాక్షి 24|7

భద్రాద్రి కొత్తగూడెం

గురువారం 4-1-2018



విద్యుత్ శాఖ కార్యాలయం

బకాయిల గుదిబండ

గృహ, సాగు అవసరాలకు దిగ్విజయంగా 24 గంటలపాటు కరెంట్ ఇస్తున్న విద్యుత్ శాఖకు బకాయిల గుదిబండ వేలాడుతోంది. వివిధ ప్రభుత్వ శాఖలు సక్రమంగా విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదు. పెరుగుతున్న బకాయిలతో జిల్లా విద్యుత్ శాఖ ఆపసోపాలు పడుతోంది.

- విద్యుత్‌శాఖలో పెరిగిపోతున్న పెండింగ్ బిల్లులు
- రూ.33.50 కోట్లు చెల్లించాల్సిన ప్రభుత్వ శాఖలు
- వసూళ్లపై దృష్టి సారించని విద్యుత్ అధికారులు

సాక్షి, కొత్తగూడెం:

జిల్లాలో గత నవంబర్ నెల చివరి వరకు వివిధ ప్రభుత్వ శాఖలు రూ.33.50 కోట్ల విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఈ బకాయిల చెల్లింపు విషయంలో ఆయా శాఖలు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. రెవెన్యూ శాఖ రూ.36.50 లక్షల బకాయి పడింది. ఐటీడీఏ రూ.85.39 లక్షలు చెల్లించాల్సి ఉంది. ఇలా పలు ముఖ్య శాఖలు భారీగా బిల్లులు పెండింగ్ పెట్టాయి. దీంతో నెల నెలా బకాయిలు భారీగా పెరిగి కొండలా మారుతున్నాయి. ఇక విద్యుత్ విషయంలో ప్రభుత్వం పకడ్బందీగా ముందుకు వెళుతుండగా, జిల్లాలో విద్యుత్ అధికారులు

- మిగతా 2లో..

కిన్నెరసానిలో గుట్టమీద గ్రౌండ్‌ఫ్లోర్ లెవెల్‌లోనే కాటేజీ నిర్మాణం

కిన్నెరసాని డ్యామ్‌వద్ద పిల్లర్ల వరకే నిర్మాణం జరిగిన ఫుడ్‌కోర్టు



ఓ అతిథీ.. ఇటు రాకోయ్!

- కిన్నెరసాని పర్యాటక పనుల్లో తీవ్ర జాప్యం
- గ్రౌండ్‌ఫ్లోర్ లెవెల్‌లోనే కాటేజీలు, అద్దాలమేడ
- నిర్మాణం పూర్తికాని టూరిజం హోటల్
- నాసిరకం ఇసుక వినియోగిస్తున్నారని ఆరోపణలు

ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు వస్తున్న పర్యాటకులకు కిన్నెరసాని నిరాశే మిగులుస్తోంది. రెండేళ్లుగా పర్యాటక అభివృద్ధి పనులు చురుగ్గా సాగడంలేదు. గత డిసెంబర్‌లోనే పూర్తికావాల్సిన నిర్మాణం ఇంకా వేగం పుంజుకోవడంలేదు. పనులు సత్వరమే పూర్తిచేస్తామని అధికారులు, ప్రజా ప్రతినిధులు పదే పదే చెబుతున్నా ఆచరణలో కనిపించడంలేదు.

పాల్వంచరూరల్: జిల్లాలోని పాల్వంచ మండలంలో ఉన్న కిన్నెరసాని పర్యాటక ప్రాంతం అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. కేంద్ర ప్రభుత్వం 2015లో నీతి అయోగ్ ద్వారా రూ.3.24 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఎకో టూరిజం అభివృద్ధి కింద రూ.7.53 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో కొత్తగూడెంలో టూరిజం హోటల్, కిన్నెరసానిలో అద్దాలమేడ, కాటేజీల పునర్నిర్మాణం, ఫుడ్ కోర్టు, మ్యూజియం నిర్మించాల్సి ఉంది. కానీ రెండేళ్ల కాలంలో కేవలం మ్యూజియం నిర్మాణం మాత్రమే పూర్తయింది. అది కూడా ప్రారంభించలేదు. మిగతా పనులు నత్తనడకన సాగుతున్నాయి.

సా....గుతున్న అద్దాలమేడ, కాటేజీల నిర్మాణాలు

గతంలో శిథిలమైన కాటేజీలు, - మిగతా 2లో..

సేవ పేరుతో స్వాహా..

బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్లలో అధిక చార్జీలు

2లో



రెడ్ సెల్యూట్ చేస్తున్న సీపీఎం నేతలు

- అడవుల నుంచి గిరిజనులను వెల్లగొట్టే కుట్ర
- 25న రాజకీయ, ప్రజా సంఘాలతో బహుజన డెమోక్రటిక్ లెఫ్ట్ ఫ్రంట్..
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- భద్రాచలంలో ఆ పార్టీ జిల్లా మహాసభలు ప్రారంభం

కేసీఆర్‌ది నియంతృత్వ పాలన

16 లో

11 లో

మినీ FOCUS

స్వచ్ఛతపై సర్వే

ఒక్కడి పాపం.. ముగ్గురికి శాపం



3 లో

కూటి కోసం పొట్ట చేతపట్టుకున్నారు.. కూలి పనులకు ఊరూరు దాటొచ్చారు.. తెల్లవారుజామునే పనిలో నిమగ్నమైన ముగ్గురు కూలీల ప్రాణాలను బొగ్గు లారీ బలితీసుకుంది.. ఆరుగురిని గాయాలపాలు జేసింది. ఈ హృదయ విదారక సంఘటన అశ్వాపురం మండలం మొండికుంట, బీజీకొత్తూరు గ్రామాల మధ్య బుధవారం చోటుచేసుకుంది. – అశ్వాపురం

భద్రాద్రి కొత్తగూడెం | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

సేవ పేరుతో స్వాహా..

- బ్యాంక్ చార్జీల పేరుతో వినియోగదారుల జేబుకు చిల్లు
- అనధికారికంగా రేట్లు నిర్ణయించిన బ్యాంక్ సేవా కేంద్రాలు
- జిల్లాలో సుమారు 40 కేంద్రాల్లో ఇదే పరిస్థితి



కరకగూడెం మండల కేంద్రంలో గల ఎస్‌బీఐ వినియోగదారుల సేవా కేంద్రం

మణుగూరు: మార్కెట్‌లో నగదు వాడకాన్ని తగ్గించి డిజిటల్ లావాదేవీలను పెంచేందుకు గ్రామస్థాయిలో మినీ బ్యాంకులను, వినియోగదారుల సేవా కేంద్రాలను ఏర్పాటుచేశారు. కానీ ఆయా కేంద్రాల నిర్వాహకులు నగదు వేసినా, తీసినా వినియోగదారుల నుంచి అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు బ్యాంకులకు(ఎస్‌బీఐ, ఎస్‌జీబీ, ఆంధ్రాబ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ తదితర) చెందిన సుమారు 40 సేవా కేంద్రాల్లో ఇదేరకం మోసం జరుగుతోందనే ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనలు పాటించని సేవా కేంద్రాలు

ఆయా బ్యాంకుల మేనేజర్ల అనుమతితో ప్రధాన బ్రాంచిల నుంచి కస్టమర్ సర్వీస్ పాయింట్లు మంజూరు చేస్తున్నారు. గ్రామస్థాయిలో బ్యాంకింగ్ ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నారు. వినియోగదారులకు సేవలు అందించినందుకు ఆయా బ్యాంకులు ప్రతినెలా ఆడిట్ చేసి సేవా కేంద్రాలకు పర్సంటేజీ చొప్పున చార్జీలు చెల్లిస్తున్నాయి. నిర్వాహకులు వివిధ రకాల లావాదేవీలకు నిర్ణీత రుసుం వసూలు చేయాలి. ఆ రేట్ల వివరాలను కేంద్రంలో నోటిస్ బోర్డులో పెట్టాలి. సేవలకు సంబంధించి రిజిస్టర్ కూడా నిర్వహించాలి. కానీ సర్వీస్ పాయింట్ల నిర్వాహకులు అవేవీ పట్టించుకోవడం లేదు. నిబంధనలు పాటించడంలేదు. నిర్ణీత రుసుం కంటే అధికంగా వసూళ్లు చేస్తూ వినియోగదారుల జేబుకు చిల్లులు పెడుతున్నారు. వినియోగదారులు హోమ్ బ్రాంచిలో ఎంత నగదు వేసినా.. తీసినా.. ట్రాన్స్‌ఫర్ చేసినా ఎలాంటి చార్జీలు ఉండవు. కేవలం ఇతర బ్రాంచిలు, లేదా ఇతర బ్యాంకులకు చెందిన అకౌంట్లకు లావాదేవీలు జరిపితేనే బ్యాంక్ చార్జీలు వర్తిస్తాయి. కానీ సేవా కేంద్ర నిర్వాహకులు మాత్రం హోమ్ బ్రాంచిల సేవలకు కూడా చార్జీలు వసూళ్లు చేస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. నిరక్షరాస్యులైన ఖాతాదారుల నుంచి, పింఛన్‌దారుల నుంచి పింఛన్ డబ్బు చెల్లింపు పేరుతో కొంత నగదును విత్ డ్రా చేస్తున్నట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ఆయా బ్యాంకుల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి కస్టమర్ సర్వీస్ పాయింట్ల నిర్వహణ తీరుపై తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు.

రూ.10 వేలకు రూ.200 చార్జీ తీసుకున్నారు



రూ.10 వేలు విత్ డ్రా చేసినందుకు కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకులు నా వద్ద రూ.200 చార్జీల పేరుతో తీసుకున్నారు. హోమ్ బ్రాంచి అయినా చార్జీలు తీసుకున్నారు. బ్యాంక్ అధికారులు మాత్రం అదే బ్రాంచి అయితే ఎలాంటి చార్జీలు ఉండవని చెబుతున్నారు. మాకు మాత్రం అన్యాయం జరుగుతోంది.

– ఎజ్జు నర్సింహారావు, కరకగూడెం మండలం

బకాయిల గుదిబండ

▶మొదటిపేజీ తరువాయి

మాత్రం బకాయిలకు సంబంధించి ఇప్పటివరకు నోటీసులు మాత్రం పంపలేదు. విద్యుత్ శాఖకు అండగా నిలవాల్సిన ఇతర శాఖలు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి.

విద్యుత్ బకాయిల పట్టిక

శాఖ	నవంబర్ వరకు ఉన్న బకాయిలు (రూ.లక్షల్లో)
మైనర్ పంచాయతీ (డబ్ల్యూడబ్ల్యూ)	990.67
మైనర్ పంచాయతీ (ఎస్‌టీఎల్)	753.58
మేజర్ పంచాయతీ (డబ్ల్యూడబ్ల్యూ)	241.21
మేజర్ పంచాయతీ (ఎస్‌టీఎల్)	318.73
పోలీస్	391.90
ఎడ్యుకేషన్	233.27
ప్రాజెక్ట్ ఆఫీస్ (ఐటీడీఏ)	85.39
మైనర్ పంచాయతీ (ఆర్‌డబ్ల్యూఎస్)	39.14
మున్సిపల్ (డబ్ల్యూడబ్ల్యూ)	48.80
మున్సిపల్ (ఎస్‌టీఎల్)	8.77
రూరల్ వాటర్ వర్క్స్ సప్లై	2.09
టెలిఫోన్ ఎక్స్ఛేంజ్	1.03
ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా	0.42
కో–ఆపరేటివ్, మార్కెట్	4.89
టీఎస్ఆర్‌టీసీ	39.98
మెడికల్	37.62
ఫిషరీస్	2.33
రెవెన్యూ	36.50
టూరిజం, టూరిస్ట్ రిసార్ట్స్	0.26
పీడబ్ల్యూడీ, ఆర్‌అండ్‌బీ	1.88
వెటర్నరీ, యానిమల్ హస్బెండరీ	3.96
ఇండస్ట్రియల్	0.49
డెయిరీ ఫామ్ (ఏపీడీడీసీ)	0.40
ఫారెస్ట్	15.98
పంచాయత్‌రాజ్	3.68
తెలంగాణ స్టేట్ సీడ్స్	0.29
ఎండోమెంట్	0.91
టీఎస్ఐఐసీ	0.67
టీఎస్ హౌసింగ్ కార్పొరేషన్	0.77
కార్పొరేషన్	1.05
స్టేషన్ ఫైర్ ఆఫీసర్	1.03
ఇతరులు	97.75
మొత్తం	3350.10

ఓ అతిథీ.. ఇటు రాకోయి..!

▶మొదటిపేజీ తరువాయి

అద్దాలమేడను పునర్నిర్మిస్తున్నారు. వీటి కోసం పర్యాటకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నిర్మాణ పనులు ప్రారంభమై రెండేళ్లు గడుస్తున్నా నిర్మాణాలు వేగం పుంజుకోలేకపోతున్నాయి. అద్దాలమేడతోపాటు నాలుగు కాటేజీలు కేవలం గ్రౌండ్‌ఫ్లోర్ లెవెల్‌లో స్లాబ్ నిర్మాణం మాత్రమే జరిగాయి. ఇక ఫుడ్‌కోర్టు అయితే ఫిల్లర్లు నిర్మాణం మాత్రమే పూర్తి చేసుకుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా పనుల్లో జాప్యం జరుగుతోంది. నిర్మాణ పనుల జాప్యం వల్ల కిన్నెరసాని వీక్షణకు వచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

ఫిబ్రవరిలోపు పూర్తిచేస్తాం

కిన్నెరసాని టూరిజం పనుల్లో కొంత జాప్యం జరుగుతున్న మాట వాస్తవమే. పనుల గడువు వచ్చే ఫిబ్రవరి వరకు పొడిగించారు. ఆలోగా పూర్తి చేస్తాం.–శంకర్, పీఆర్ ఏఈ

నాసిరకం ఇసుక వాడకం

కాటేజీలు, అద్దాలమేడ, ఫుడ్‌కోర్టు నిర్మాణాలకు నాసిరకం ఇసుక వాడుతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తక్కువ ధరకు లభిస్తుందనే ఉద్దేశంతో కాంట్రాక్టర్ స్థానికంగా లభించే ఇసుకతోనే నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. రాళ్లు, దుబ్బతో కూడిన ఇసుక వాడుతూ నిర్మాణాలు చేయడం వల్ల అవి ఎక్కువ కాలం మన్నవనే ఆరోపణలున్నాయి.

పర్యాటక కమిషనర్ ఆదేశాలు బేఖాతర్

కిన్నెరసానిలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు రెండు నెలల క్రితం రాష్ట్ర పర్యాటక శాఖ కమిషనర్‌తోపాటు జిల్లా ఉన్నతాధికారులు వచ్చారు. ఇక్కడ జరుగుతున్న పనులను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ డిసెంబర్ చివరినాటికి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో బ్లాక్‌లిస్ట్‌లో పెడ తామని హెచ్చరించారు. అయినా పను ల్లో వేగం పుంజుకోలేదు. మరో ఆరునెల లు గడిచినా ఈ పనులు పూర్తయ్యే పరిస్థితిలేదని పలువురు పేర్కొంటున్నారు.



నిర్మాణానికి వాడుతున్న నాసిరకం ఇసుక ఇదే...

పనులపై పర్యవేక్షణ ఏదీ..?

అభివృద్ధి పనులను పరిశీలించాల్సిన అధికారులు సైతం పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. కిన్నెరసానిలో చేపట్టిన అభివృద్ధి పనులను పర్యవేక్షించేందుకు పంచాయ తీ రాజ్ శాఖ ఏఈ శంకర్‌ను పర్యవేక్షణాధికారిగా నియమించారు. ఆయన కొత్తగూడెంలోని టూరిజం హోటల్ నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్నారు తప్ప కిన్నెరసానిలో పర్యటించిన దాఖలాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పర్యాటక పనులు వేగంగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, పర్యాటకులు కోరుతున్నారు.

సాగర్ నీటి ప్రవాహాన్ని లెక్కించిన కేఆర్‌ఎంబీ బృందం

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెంలోని ఇన్‌ఫాల్ కాలువ, పాలేరు వద్ద అవుట్‌ఫాల్ కాలువలో పారుతున్న నీటి ప్రవాహాన్ని గురువారం కేఆర్‌ఎంబీ (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు) బృందం సభ్యులు లెక్కించారు. టెలీమెట్రిక్ పరికరాల ద్వారా ప్రస్తుతం కాలువలో నీరు పారుతండగా నీటి ప్రవాహం, వేగం, వెడల్పు తదితర అంశాలను రాడార్ సిస్టం ద్వారా అనుసంధానించారు. దీంతో కాలువలకు ఎంతనీరు సరఫరా చేస్తే ఎన్ని గంటల్లో ఎంత దూరం వెళ్తుందనే అంచనా వేయవచ్చని, అలాగే కాలువ నీటి సామర్థ్యం లెక్కించవచ్చని ఎన్నెస్పీ ఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. కేఆర్‌ఎంబీ టీంలో ఏడీఈ శ్రీనాథుడు, డీఈఈ బాబ్జి, ఏఈ సుకుమార్ ఎన్నెస్పీ డీఈఈ అక్బర్‌పాషాపాల్గొన్నారు.



యాగం చేయిస్తున్న ఆచార్య సత్యవీర్‌స్వామిజీ, పక్కన యోగా సిద్ధిరాములు

పుత్ర కామేష్టి యాగం పూర్తి

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్‌స్వామీజీ ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రంనాడు ఈ యాగం చేస్తే, యాగంలో వాడే ఔషధాలు మంచి ఫలితాలను ఇస్తాయని ఆయన పేర్కొన్నారు. అందుకే ఈ రోజు యాగం చేశామన్నారు. ఇందులో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం వారికి యోగాసనా లు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. యాగం నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. ఇంకా వివరాలు తెలుసుకోవాలనుకుంటున్నవారు 9248828666 నంబరులో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈ నెల 31న జరుగుతుందన్నారు.



యాగంలో పాల్గొన్న దంపతులు

ఒక్కడి పాపం.. ముగ్గురికి శాపం

ఒక్కడు..
ఒకే ఒక్కడు..
వాడొక్కడి పాపం..
ముగ్గురికి శాపం..
బొగ్గు లారీ దూసుకొచ్చింది..
ముగ్గురు కూలీలను బలిగొంది..
మరో ఆరుగురిని గాయపరిచింది...


ప్రమాదానికి కారణమైన లారీ



శివరాత్రి గోపయ్య


తోడేటి భాగ్యారావు


సన్యాసిపేట కనకారావు



లారీ ఢీకొనగా రహదారి పక్కకు దూసుకుపోయిన డీసీఎంలు

అశ్వాపురం:

అతి వేగం.. అజాగ్రత్త..
తాగిన మత్తో.. నిద్ర మత్తో..
ఏదైనా కానివ్వండి..
మొన్న అంజనాపురం వద్ద లారీ..
నిన్న స్టేజ పినపాక వద్ద డీసీఎం..
నేడు మొండికుంట వద్ద లారీ..
మృత్యువులా దూసుకొచ్చింది..
ముగ్గురిని బలితీసుకుంది..

అశ్వాపురం మండలంలోని మొండికుంట, బీజీ కొత్తూరు గ్రామాల మధ్యనున్న కట్టుకాలువ వద్ద బుధవారం ఉదయం ఆరు గంటల సమయంలో ఘోర ప్రమాదం జరిగింది. మృత్యువులా దూసుకొచ్చిన బొగ్గు లారీ.. ఒక డ్రైవర్, ఇద్దరు కూలీల ప్రాణాలు తీసింది.

- అశ్వాపురం మండలంలో బీఎస్ఎన్ఎల్ కేబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. గుంటూరు నుంచి రెండు డీసీఎం వాహనాలు (ఏపీ 28వీ 9360, ఏపీ16టీవీ 1684) పైపుల లోడుతో బుధవారం ఉదయం వచ్చాయి. మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి మొండికుంట వైపున ఆగాయి. పైపులను కూలీలు కిందికి దించుతున్నారు.
- సరిగ్గా అదే సమయంలో.. మణుగూరు నుంచి బొగ్గు లారీ వాయు వేగంతో దూసుకొచ్చింది. ఆ రెండు డీసీఎంలను వెనుక నుంచి ఢీకొంది. అవి అదుపుతప్పి ముందుకు వెళ్లాయి. వాటి టైర్ల కింద పడిపోవడంతో కూలీ శివరాత్రి గోపయ్య(45), డీసీఎం డ్రైవర్ తోడేటి భాగ్యారావు(25) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మరో కూలీ సన్యాసిపేట కనకారావు(46) ఆస్పత్రిలో ప్రాణాలొదిలాడు. తీవ్రంగా గాయపడిన మరో ఆరుగురు భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.
- బీఎస్ఎన్ఎల్ పైపులైన్ పనుల కోసమని పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం నుంచి 50మంది కూలీల(వడ్డెరలు)ను నెల రోజుల క్రితం కాంట్రాక్టర్ తీసుకొచ్చారు. అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర, మొండికుంట, మణుగూరు మండల సాంబాయిగూడెం వద్ద గుడిసెల్లో వీరు ఉంటున్నారు. ప్రస్తుతం అశ్వాపురం మండలంలో పనులు చేస్తున్నారు.
- బుధవారం తెల్లవారుజామున పైపులు వచ్చాయని చెప్పగానే కూలీలు మేల్కొని వెంటనే పనుల్లోకి దిగారు. నెల్లిపాకబంజర నుంచి పైపులను దింపుకుంటూ వచ్చారు. చివరిగా, మొండికుంట–బీజీ కొత్తూరు గ్రామాల మధ్యన కట్టుకాలువ వద్ద దింపుతున్నారు. ఈ సమయంలో మణుగూరు నుంచి కొత్తగూడెం వైపు బొగ్గు లారీ (ఏపీ20ఎక్స్ 3991) అతి వేగంగా దూసుకొచ్చింది. ఆగి ఉన్న ఆ రెండు డీసీఎంలను వెనుక నుంచి ఢీకొంది.


ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ నరేందర్

కేసు

ప్రమాద వార్త తెలిసిన వెంటనే అక్కడకు అశ్వాపురం సీఐ అల్లం నరేందర్, ఎస్ఐలు ఎల్.రవీందర్, బి.రాంజీ వెళ్లారు. రెండు 108 వాహనాలలో క్షతగాత్రులను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను కుటుంబీకులు, బంధువులకు అప్పగించారు. మృతుల బంధువు వీరస్వామి ఫిర్యాదుతో సీఐ నరేందర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతులు

- **శివరాత్రి గోపయ్య(45):** ఇతనిది, పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు గ్రామం. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.
- **తోడేటి భాగ్యారావు(25):** ఇతడు, డీసీఎం డ్రైవర్. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలం యలమందల గ్రామస్తుడు.
- **సన్యాసిపేట కనకారావు(46):** ఇతనిది, పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం గ్రామం. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

క్షతగాత్రులు

- **శివరాత్రి రామచంద్రయ్య(30):** ఇతనికి నడుము, కాలు విరిగాయి.
- **శివరాత్రి శ్రీనివాస్(36):** ఇతని తలకు బలమైన గాయమైంది, కాలు విరిగింది.
- **తురకా వెంకన్న(26):** ఇతనికి తలకు గాయమైంది. కాలు, చెయ్యి విరిగింది.
- **బెజవాడ రాజు(20):** పక్కటెముకలు, కాలు, చెయ్యి విరిగాయి.
- **సంపంగి వెంకటేష్(45):** కాలు, చేతికి గాయాలయ్యాయి.
- **ఒల్లెపు భద్రాజి(53):** కాలు, చేతికి గాయాలయ్యాయి.
- వీరందరిదీ, పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం.

అతి వేగంతో అనేక ప్రమాదాలు

- మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటోంది. ఇసుక, బొగ్గు లారీలను డ్రైవర్లు అతి వేగంగా, అజాగ్రత్తగా, (తాగిన–నిద్ర) మత్తులో నడుపుతున్నారు, ప్రమాదాలకు కారణమవుతున్నారు. సాధారణంగా ఈ ఇసుక, బొగ్గు లారీలన్నీ ఒకేసారి బయల్దేరతాయి. ముందుగా వెళ్లేందుకు డ్రైవర్లు పోటీ పడుతున్నారు, ఓవర్‌టేక్ చేస్తున్నారు. ఈ కారణాలతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అనేకమంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఇంకెంతోమంది క్షతగాత్రులవుతున్నారు.
- అశ్వాపురం మండలం మొండికుంటలోనే ఏప్రిల్ 9న లారీ, ఆటో ఢీకొన్నాయి. అక్కడికక్కడే నలుగురు మృతిచెందారు.
- బూర్గంపాడు మండలం అంజనాపురం వద్ద ఆర్టీసీ బస్సును లారీ ఢీకొంది. ముగ్గురు మృతిచెందారు.
- బుధవారం మొండికుంట ప్రమాదంలో ముగ్గురు మృతిచెందారు.
- ఈ వాహనాల (ప్రధానంగా ఇసుక, బొగ్గు) అతి వేగానికి సంబంధిత అధికారులు కళ్లెం వేయాలి, డ్రైవర్లను గట్టిగా హెచ్చరించాలి. లేనట్టయితే, ఇలా ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి, ప్రాణాలు పోతూనే ఉంటాయి.

పట్టుకో.. పట్టుకో..

- స్థలం: కారేపల్లి మండలంలోని కొమ్ముగూడెం స్టేజీ.
- సమయం: బుధవారం సాయంత్రం.
- సందర్భం: వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తున్నారు.

కారేపల్లి:

కారేపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్, సిబ్బంది కలిసి ఖమ్మం–ఇల్లందు ప్రధాన రహదారిపై గిద్దెవారిగూడెం స్టేజీ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్నారు. అటుగా ఓ ద్విచక్ర వాహనం వచ్చింది. ఆపమన్నట్టుగా పోలీసులు చేతులతో సైగ చేశారు. ఆ వాహన చోదకుడు ఆపలేదు. వేగంగా ముందుకు దూసుకెళ్లాడు. ఎస్ఐ, సిబ్బంది కలిసి దానిని తమ వాహనంలో వెంటాడారు. కొద్ది దూరంలోగల కొమ్ముగూడెం స్టేజీ వద్ద దానిని ఆపారు. వాహన చోదకుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారించారు.


స్వాధీనపర్చుకున్న ప్యాకెట్లను, నిందితుడిని చూపుతున్న పోలీసులు

ఎందుకు ఆపలేదు..?

ఈ వాహన చోదకుడి పేరు గుగులోతు హతీరాం అలియాస్ జిత్తా నాయక్, భాగ్యనగర్ తండా వాసి. తన ద్విచక్ర వాహనంపై ఖమ్మం నుంచి సీతారాంపురం మీదుగా భాగ్యనగర్ తండాకు గుట్కా, అంబర్ ప్యాకెట్ల సంచులతో వెళుతున్నాడు. పోలీసులను చూడడంతోనే ఇలా తన వాహనంపై పారిపోతున్నాడు. అతని వద్దనున్న గుట్కా, అంబర్ ప్యాకెట్ల విలువ 40వేల రూపాయలు ఉంటుంది. ఆ ప్యాకెట్లను, ద్విచక్ర వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. హతీరాంతోపాటు అతడికి ఆ ప్యాకెట్లు విక్రయించిన ఖమ్మంలోని వ్యాపారిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు. హతీరాం అలియాస్ జిత్తా నాయక్‌పై కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. ఇతడిని ఎస్ఐ కిరణ్‌కుమార్, హెడ్ కానిస్టేబుల్ శశిధర్, కానిస్టేబుళ్లు బి.హరి, మంగీలాల్, పాపారావు, రాజేష్, పవన్, టీవీ నాగేశ్వరరావు తదితరులు వెంటాడి పట్టుకున్నారు. ఈ వివరాలను సీఐ సాంబరాజు, ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు.

మద్యానికి డబ్బివ్వలేదని ఆత్మహత్య

భద్రాచలంటౌన్: అతడికి మద్యం తాగాలనిపించింది. భార్యను డబ్బులు అడిగాడు. ఆమె ఇవ్వలేదు. అంతే.. ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణంలోని రంగనాయకుల గుట్ట ప్రాంతంలో బుధవారం ఇది జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు..

రంగనాయకుల గుట్ట ప్రాంతానికి చెందిన బెనుకు రాంబాబు(39) తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసగా మారాడు. పనులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. మద్యం తాగేందుకని మంగళవారం రాత్రి తన భార్యను డబ్బులు అడిగాడు. ''నా వద్ద లేవు. పనీపాటా లేకుండా తాగుతూ కూర్చుంటే డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయ్..?'' అని ఆమె గట్టిగా ప్రశ్నించింది. అతడు తట్టుకోలేకపోయాడు. అదే రోజు రాత్రి ఇంట్లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

ఖమ్మం జిల్లా వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం

3311.08/114620°

జాతీయం

నగరం	గరిష్ఠ	కనిష్ఠ
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ	పట్టణం/జిల్లా	గరిష్ఠ/ కనిష్ఠ
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్రి
రా.09.00 గగనం




మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 దేలింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ



భద్రాద్రి సమాచారం

తెల్లవారుజామున 4.30 గంటలకు దేవాలయం తెరచుట
5.30 నుంచి 7.00వరకు దర్శనం ఉండదు
7.00 నుంచి స్వామి వారి దర్శనం ప్రారంభం
7.00 నుంచి 8.00 వరకు అభిషేకం(భద్రుని మండపంలో)
9.00 నుంచి 11.30వరకు కళ్యాణ సహస్ర నామార్చన
మధ్యాహ్నం 1.00 నుంచి 3.00 వరకు ఆలయం మూసివేత
3.00 నుంచి 9.00 వరకు దైవదర్శనం
రాత్రి 7.00 నుంచి 8.00 వరకు దర్బారు సేవ
9.00గం.లకు ఆలయం మూసివేత

మార్కెట్ ధరలు

క్వింటాల్‌కి రూ.లలో

ఖమ్మం వ్యవసాయమార్కెట్‌లో బుధవారం పంట ఉత్పత్తుల ధరలు

	గరిష్ఠ	కనిష్ఠ
మొక్కజొన్న	1,160	1,160
పెసలు	4,000	2,500
కందులు	4,025	3,550
మినుములు	--	--
బొబ్బర్లు	--	--
వేరుశనగ	3,800	2,800
ఎండుమిర్చి	8,821	6,300
తాలు మిర్చి	4,500	3,000
పత్తి	5,050	4,200

–ఖమ్మం,వ్యవసాయం

చికెన్ (సుగుణ) స్కిన్ 167 | స్కిన్‌లెస్ 196

పాడి-పంట

పత్తి చేలల్లో ఇతర పంటలు

దిగుబడి లేక రైతుల తిప్పలు

తిరుమలాయపాలెం: ఆరుగాలం కష్టించి పనిచేస్తున్న రైతులకు ఈ ఏడాది పత్తి పంట కలిసిరాలేదు. తగ్గిన దిగుబడులు రైతులను ఆర్థికంగా కష్టాలపాల్జేశాయి. ప్రస్తుతం పత్తి పంటకు మార్కెట్‌లో ధర ఆశించిన స్థాయిలో ఉన్నప్పటికీ మొదట్లో అకాల వర్షాలు నట్టేట ముంచాయి. ఇప్పుడు గులాబీ పురుగు దెబ్బతో పత్తి రైతులు కుదేలవుతున్నారు. తిరుమలాయపాలెం మండలంలో పత్తి పంట సాగు చేసిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం మిర్చి సాగుచేసి గిట్టుబాటు ధరలు లేక నష్టపోయిన రైతులు ఈ ఏడాది 12వేల ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశారు. పత్తిపైరు కాయ దశకు చేరగానే ఎడతెరపి లేని అకాల వర్షాలతో మొదటి కాపు పూర్తిగా చేతికందకుండా పోయింది. ఆ తర్వాత కాపు వచ్చినప్పటికీ పత్తి పువ్వులో గులాబీ పురుగు చేరి విచ్చుకోకుండానే దెబ్బతింది. దీంతో ఎకరాకు కనీసం మూడు క్వింటాళ్లు కూడా దిగుబడి రాని పరిస్థితి ఏర్పడింది. దీంతో రైతులు పత్తి పంటను తొలగించి మొక్కజొన్న, వేరుశనగ పంటల సాగుకి మొగ్గు చూపుతున్నారు. భక్తరామదాసు ప్రాజెక్టుల ద్వారా మండలానికి సాగునీరు అందుతుండడంతో నీటి కరువు లేదు. పత్తి పంటను దున్నించి ఇతర పంటలు వేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి సాగుచేసిన పత్తికి కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాకపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేక ఆందోళన చెందుతున్నారు. ఇతర పంటలు సాగుచేసి కొంత వరకు ఆర్థిక నష్టం పూడ్చుకోవాలని ఆశతో ముందుకు సాగుతున్నారు.



పిండిప్రోలులో పత్తి పంటను తొలగించి మొక్కజొన్న సాగుచేస్తున్న దృశ్యం



మేడిదపల్లిలో వేరుశనగ పంట



గులాబీ పురుగుతో దెబ్బతిన్న పత్తి పంట

తీవ్రంగా నష్టపోయా..


ఈ ఏడాది పత్తి పంటకు గులాబీ రంగు పురుగు చేరి పంట దిగుబడి రాలేదు. ఎకరాకు మూడు క్వింటాళ్లు మాత్రమే వచ్చింది. పెట్టుబడి కూలీల ఖర్చులు కూడా రావట్లేదు. ఇతర పంటలు సాగుచేస్తే పెట్టుబడి ఖర్చులు వస్తాయనే ఆశతో ఉన్నాం. పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

– భూక్య వీరన్న, బాలాజీనగర్‌తండా

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



'కాయకల్ప' దక్కేనా..!

నేడు సుజాత నగర్ పీహెచ్‌సీకి రాష్ట్ర బృందం పర్యటన

ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు.. మనిషి జీవనానికి ఆస్పత్రికి విడదీయలేని సంబంధం ఉంటుంది. ప్రభుత్వాసుపత్రులంటే ఒకప్పుడు చాలా చులకన భావం ఉండేది. ప్రభుత్వాసుపత్రికి వెళితే టాయిలెట్స్ ఉండవని, శుభ్రత ఉండదని, అపరిశుభ్రతగా ఉంటుందని, ప్రశాంత వాతావరణం ఉండదన్న ఒకప్పటి భావనకు ప్రస్తుతం చెల్లుచీటి పడిందనే చెప్పవచ్చు.. కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వాసుత్రులు కూడా సేవలలో తామేమీ తక్కు కాదన్నట్లు కార్పొరేట్ ఆస్పతులను తలపించడమే ఇందుకు నిదర్శనం. –సుజాతనగర్:



సుజాత నగర్‌లోని ప్రభుత్వాసుపత్రి

ప్రభుత్వాసుపత్రులు స్వచ్ఛత వైపు పరుగులు పెడుతున్నాయి. స్వచ్ఛతలో భాగంగా కేంద్రప్రభుత్వం కాయకల్ప అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కాయకల్ప క్రింద జిల్లాలో ఎంపికయ్యే ఒక ఆసుపత్రికి రూ.2 లక్షలు అందజేస్తారు. అదేవిధంగా నూటికి 70 పాయింట్లు దాటిన ప్రతి ఆసుపత్రికి రూ.50 వేల నగదును అందిస్తారు.

ఆరు అంశాల్లో ప్రగతి చూపాలి..

కాయకల్ప కార్యక్రమం క్రింద అప్‌కీపింగ్, శానిటేషన్, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఇన్‌ఫెక్షన్ కంట్రోల్, సపోర్టివ్ సర్వీసెస్, హైజిన్ ప్రమోషన్ అనే ఆరు అంశాలలో ఆసుపత్రులను పరిశీలిస్తారు. ఈ ఆరు అంశాల్లో ప్రగతి కనబర్చిన వైద్యశాలలకు నగదు బహుమతులు అందజేస్తారు.

ఆరు ఆస్పత్రులకు ఇప్పటికే..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 29 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. వీటిలో గుండాల, జగన్నాథపురం మినహా సుజాతనగర్, అశ్వారావుపేట, పర్ణశాల, మొరంపల్లి బంజర, ఎర్రగుంట, చంద్రుగొండ ప్రాంతాల్లోని ఆరు ఆసుపత్రులు 90 మార్కులకంటే అధికంగా పాయింట్లు సాధించగా, మిగిలిన 21 ఆసుత్రులు 70 మార్కుల కంటే అధిక స్కోర్‌ను సాధించాయి. గత నెలలో జిల్లాలో పర్యటించిన కాయకల్ప జిల్లా బృందం ఆసుపత్రులకు మార్కులు కేటాయించింది. వీటిలో జిల్లాలో ఒక ఆసుపత్రి నెంబర్ వన్‌గా ఎంపికై రూ.2లక్షల నగదుతో కాయకల్ప అవార్డును దక్కించుకోనుంది. మిగిలిన 26 ఆసుపత్రుల్లో ఒక్కోదానికి రూ.50 వేల నగదుఅందుకునే అవకాశం ఉంది

పీహెచ్‌సీకి ప్రథమ స్థానం దక్కేనా..

గురువారం కాయకల్పకు సంబంధించిన రాష్ట్ర బృందం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రానుంది. స్టేట్ క్వాలిటీ మేనేజర్ జోత్స్న ఆధ్వర్యంలో బృందం జిల్లాలోని ఆసుపత్రులను సందర్శించునుంది. సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జిల్లాలోనే నెంబర్ వన్ స్థానాన్ని దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

వైద్యశాలలు బావుంటేనే రోగులు వస్తారు ..

వైద్యశాలలు బావుంటేనే వైద్యం కోసం రోగులు వస్తారు. జిల్లాలో దాదాపు అన్నీ పీహెచ్‌సీలలో పరిశుభ్రత ఉండేలా చూశాం. ఆసుపత్రులన్నింటిని పరిశుభ్రంగా ఉంచాలనేది నా డ్రీమ్. స్వచ్ఛభారత్‌లో భాగంగా సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించి అందరిని ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేలా చూశాం.



–కూన దయానందస్వామి
డీఎంహెచ్‌ఓ

పీహెచ్‌సీలోని ప్రత్యేకతల్లో కొన్ని..

- విద్యుత్ సరఫరా లేని సమయంలో చిన్నారులకు వేసే వ్యాక్సిన్ నిల్వలు పాడు కాకుండా ఇన్వర్టర్ సాయంతో ఫ్రిజ్ నడిచే ఏర్పాటు.
- ఆరోగ్య కేంద్రంలోని కిటికీలు, ద్వారాలకు డోర్ కర్టెన్లు
- పచ్చదనం ఉట్టిపడేలా ఆసుపత్రి ఆవరణలో ఆయుర్వేదం, ఇతర మొక్కల పెంపకం.
- మొక్కలకు రక్షణగా డైమండ్ జాలి ఫెన్సింగ్.
- వాడేసిన ఇంజక్షన్లు, వ్యర్థాలు దహనం చేసేందుకు వరలతో కూడిన గుంట ఏర్పాటు.
- ఆసుపత్రిలో ఆక్సిజన్ సిలిండర్లు, అగ్నిమాపక పరికరాల సౌకర్యం.
- ఆన్‌లైన్ నివేదికలు పంపేందుకు ఆసుపత్రిలో ఇంటర్నెట్ సౌకర్యం.
- సెలైన్ ఎక్కించిన వేళల్లో సిబ్బంది సమయాన్ని చూసేందుకు వీలుగా వార్డు, ఆపరేషన్ థియేటర్లో గోడ గడియారాల ఏర్పాటు.
- రోగుల వెంట ఆసుపత్రికి వచ్చే సహాయకులు కూర్చేనేందుకు స్టూళ్లు, కుర్చీల ఏర్పాటు.
- పీహెచ్‌సీలో మినరల్ వాటర్ సౌకర్యం.
- పీహెచ్‌సీ ప్రారంభంలో వృద్ధులు మెట్లు ఎక్కడం కోసం పైపులతో కూడిన స్టీల్ రెయిలింగ్ సౌకర్యం.
- దోమలు లోపలికి రాకుండా కిటికీలకు ప్లాస్టిక్ మెష్.
- వర్షపునీరు ఇంకిపోవడానికి ఆవరణంలో ఇంకుడుగుంత ఏర్పాటు.

న్యూస్‌బాక్స్

ప్రజలకు జవాబుదారీగా నిలుద్దాం..

చుంచుపల్లి: పంచాయతీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల విషయంలో వాటి పరిష్కారానికి మార్గం చూపి వారికి జవాబుదారీగా నిలవాలని చుంచుపల్లి పంచాయతీ సర్పంచ్ లక్ష్మి, ఈఓ బూడిద అరుణ్‌గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక చుంచుపల్లి పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో వారు పాల్గొని మాట్లాడారు. పంచాయతీ పరిధిలో గల వివిధ వార్డుల్లో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించే విధంగా సిబ్బంది చొరవ చూపాలన్నారు.

కొండచిలువ హతం

సుజాతనగర్: మండలంలోని సుజాతనగర్, సీతంపేట బంజర గ్రామాల మధ్య రహదారిలో బుధవారం ఓ కొండచిలువను కొందరు చంపారు. సుమారు 10 అడుగుల కొండ చిలువ రోడ్డుపైకి వచ్చింది. అదే సమయంలో అక్కడే ఉన్న పశువుల కాపరులు, యువకులకు కొండచిలువ కన్పించడంతో వెంటనే చంపివేశారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

జూలూరుపాడు: ప్రతి కుటుంబానికి వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేయాలని కోరుతూ అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో ఎంపీడీఓ బి.భారతికి వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే నాగుల్ మీరా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎస్‌కే.సమీర్, శివ, మధు, రవి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురం సమీపంలో ఆటో, ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది.



గాయపడిన ఆజ్మీర రంగారావు

ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సూర్యాపేట జిల్లా మల్లారెడ్డిపాలెం మండలం పీక్లాతండాకు చెందిన ఆజ్మీర రంగారావు ద్విచక్రవాహనంపై భద్రాచలం దైవదర్శనానికి వెళుతున్నాడు. జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన ఇడుపుల లక్ష్మణ్‌రావు ఆటోలో కొత్తగూడెం నుంచి జూలూరుపాడుకు ప్రయాణికులను తీసుకెళుతున్నాడు. ఈ క్రమంలో పడమటనర్సాపురం సమీపంలో ఆజ్మీర రంగారావు ఆటోని ఢీకొట్టాడు. బైక్ ఢీకొనడంతో ఆటో ముందు భాగంలోని అద్దంలో నుంచి దూసుకెళ్లిన రంగారావు డ్రైవింగ్ చేస్తున్న లక్ష్మణ్‌రావుపై ఎగిరిపడ్డాడు. దీంతో ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న లక్ష్మణ్‌రావుకు, ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న రంగారావుకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కొత్తగూడెంరూరల్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్ల మోహన్‌రావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కొత్తగూడెంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెప్పులు కుట్టే చర్మకారులు డప్పుకొట్టే కళాకారులకు రెండు వేలు రూపాయాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బోయిని శ్రీనివాస్, రాజు, శనిగరపు శ్రీనివాస్, దూడపాక వికాస్, వెంకన్న, రాజు ఉన్నారు.

నిరుద్యోగ సమస్యను పట్టించుకోని ప్రభుత్వం



మాట్లాడుతున్న మల్లెల రామనాథం

సూపర్‌బజార్(కొత్తగూడెం): యువతను పీడిస్తున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో పాలక టీఆర్ఎస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని టీజేఏసీ జిల్లా చైర్మన్ మల్లెల రామనాథం విమర్శించారు. స్థానిక వైర్యవైశ్య సత్రంలో బుధవారం జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలలో స్థానిక నిరుద్యోగ యువతకే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ ఈ నెల 8న భద్రాచలంలో పాదయాత్రను ప్రారంభించి 9వ తేదిన కొత్తగూడెం చేరుకునే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పంపన శివప్రసాద్, వల్లాల భరత్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో నాయకులు దేవదానం, ఎస్కే నబీ, కందగట్ల సురేందర, రవినాయక్, వెంకట్, నాయకులు శ్రీనివాసరెడ్డి, చార్వాక, శౌరి, రామకృష్ణ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

పాల్వంచరూరల్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పీఆర్టీయూ 2018 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఎంపీడీఓ కె.థన్సింగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యాయ నాయకులు కాంతారావు, సంగమేశ్వరరావు, రాజమొగిలి, భవానిశేఖర్, రాజేందర్, పూర్ణచందర్‌రావు, ఏడుకొండలు, వెంకటేశ్వర్లరెడ్డి, పాల్గొన్నారు.

కేటీపీఎస్ కాల్వకు ఇనుప కంచె ఏర్పాటు

పాల్వంచరూరల్:

సాక్షి ఎఫెక్ట్..



రక్షణగా ఏర్పాటు చేసిన ఇనుప కంచె దృశ్యం

పర్యాటక ప్రాంతమైన కిన్నెరసానిలో పర్యాటకుల పాలిట కేటీపీఎస్ కర్మాగారానికి నీటిని తరలించే కాల్వ ప్రమాదకరంగా మారింది. గతనెల 23వ తేదీన ములకలపల్లి మండలం మాదారం యూపీఎస్ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు కాల్వలో పడి మృతి చెందిన సంఘటనపై 'సాక్షి' దిన పత్రికలో 25వ తేదిన వెలువడిన కథనానికి వైల్డ్‌లైఫ్ అధికారులు స్పందించారు. ఈ మేరకు బుధవారం కిన్నెరసానిలోకి ప్రవేశించే ముందు ఉన్న కేటీపీఎస్ నీటి కాల్వలోనికి పర్యాటకులు వెళ్లకుండా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు.

రామయ్యకు నిత్య కల్యాణోత్సవం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారికి అర్చకులు బుధవారం ప్రత్యేక పూజలు, నిత్య కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని భద్రుని మండపంలో స్వామి వారికి స్నపన తిరుమంజనం జరిపించారు. గర్భ గుడిలో తెల్లవారుఝామున సుప్రభాత సేవ, సేవాకాలం, ఆరాధన తదితర పూజలు చేశారు. గోదావరి పుణ్య జలాలతో భద్రుని గుడిలో స్వామి వారి పాదుకుల వద్ద అభిషేకం నిర్వహించారు. అంతరాలయంలో పూజల అనంతరం స్వామి వారి మూర్తులను ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గర్భ గుడి నుంచి ఊరేగింపుగా ఆలయ ప్రాకార మండపానికి తీసుకొచ్చారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామి వారికి కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, అమ్మవారికి కంకణధారణ, యోత్రధారణగావించారు. భక్తుల గోత్ర నామాలను స్వామి వారికి విన్నవించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు అత్యంత వైభవోపేతంగా రామయ్యకు నిత్య కల్యాణం జరిపించారు.

రాపత్తు సేవ


రామయ్యకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి బుధవారం పునర్వసు మండపంలో రాపత్తు ఉత్సవాన్ని అర్చకులు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేక పల్లకిలో మంగళ వాయిద్యాలతో ఆలయం నుంచి ఉరేగింపుగా మండపానికి తీసుకెళ్లారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం చేశారు. దేవస్థానం పర్యవేక్షకుడు భవానీ రామకృష్ణ, ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి జగన్నాథాచార్యులు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ఆశీర్వచనాలు


తుమ్మలను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

దమ్మపేట: మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సచివాలయంలోని చాంబర్‌లో బుధవారం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) వేద పండితులు ఆశీర్వచనాలు అందించి దీవించారు. నూతన సంవత్సరం సందర్భంగా వీరిని అన్నపురెడ్డిపల్లి శివాలయం వ్యవస్థాపక ధర్మకర్త మారగాని శ్రీనివాసారావు తీసుకెళ్లారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించారు.

పది టన్నుల బెల్లం పట్టివేత


బెల్లం లారీతో పోలీసులు

కల్లూరు: కల్లూరులో బుధవారం పది టన్నుల బెల్లం లోడ్ లారీని పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఎర్రవరం నుంచి కల్లూరు మీదుగా మధిర రోడ్డుకు బెల్లం లోడుతో లారీ వెళుతోంది. దీనిని కల్లూరులో పోలీసులు పట్టుకుని, ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు. కల్లూరుకు చెందిన లక్ష్మీప్రసన్న సూపర్ మార్కెట్, కేబీకే సూపర్ మార్కెట్, గౌరవరపు చంద్రశేఖర్ కిరాణా షాపు, జల్లా శ్రీనివాసరావు కిరాణా షాపులో విక్రయించేందుకు ఈ బెల్లం తీసుకెళుతున్నట్టు ఎస్‌ఐ పవన్‌కుమార్ తెలిపారు. ''సూపర్‌మార్కెట్, కిరాణా షాపుల యజమానుల వద్ద బిల్లులు ఉన్నాయి. అయినప్పటికీ అంత పెద్ద మొత్తంలో బెల్లం కొనుగోలు చేసేందుకు వీల్లేదు. లారీని ఎక్సైజ్ ఎస్‌ఐ కుమార్‌కు అప్పగించాం'' అని, ఎస్‌ఐ పవన్‌కుమార్ వివరించారు.

కోడి పందెంగాళ్ల అరెస్ట్

వేంసూరు: మండలంలోని లచ్చన్నగూడెం గ్రామ శివారులో కోడి పందాల స్థావరంపై బుధవారం ఎస్‌ఐ వెంకన్న దాడి చేశారు. ఆరుగురిని అరెస్ట్ చేశారు. కోడి పూంజును, రూ.600 నగదును స్వాధీనపర్చుకున్నారు. ఆరుగురు పందెగాళ్లపై కేసు నమోదు చేశారు.

స్థావరంపై దాడి

కల్లూరు: మండలంలోగల లక్ష్మీపురం గ్రామం పంగిడి చెరువు సమీపంలోని కోడి పందాల స్థావరంపై ఎస్‌ఐ డి.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం దాడి చేశారు. 24 మంది పందెంగాళ్లలో ఏడు గురిని అదుపులోకి తీసుకున్నారు. మిగతా 17మంది పరారయ్యారు. 24 మందిపై కేసు నమోదు చేశారు. ఐదు కోడి పుంజులు, రెండు ద్విచక్ర వాహనాలు, రూ.2350 నగదు స్వాధీనపర్చుకున్నారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రాణాలకు రక్షణేదీ..?



రక్షణలేని పనిమంతులు



పనికన్నా ప్రాణం మిన్న

విలువైన ప్రాణాన్ని ఫణంగా పెట్టి.. ప్రాణాలకు తెగించి సర్కస్‌ఫీట్లు చేస్తూ వంతెన నిర్మాణ పనుల్లో బిజీగా ఉన్నారు వీరంతా.. ఒక్కసారి తమ వెనుక ఉన్న కుటుంబ సభ్యుల గురించి మదిలో మెదిలితేగాని పనిలో రక్షణ సూత్రాలు పాటించాలనే జ్ఞానం వస్తుందేమో. ఎంత అనుభవం ఉన్నా.. ఒక్కోసారి జరిగే చిన్న చిన్న పొరపాట్లే ప్రాణంమీదకు తెస్తాయి. కాని ఇక్కడ ఉన్నవారిలో ఏ ఒక్కరికి ఈ ఆలోచన వచ్చినా తమతోపాటు తోటి కార్మికుల ప్రాణాలకు 'రక్షణ' చర్యలు పాటించేవారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమనాలో.. పని చేయిస్తున్న కాంట్రాక్టర్ అలసత్వమనాలో అర్థంకాని పరిస్థితి. కానీ జరగరానిదేమైనా జరిగితే ప్రాణాలు పోయేది పొట్టకూటికోసం పనులుచేసే ఈ నిరుపేద కార్మికులవే. కొత్తగూడెం పట్టణంలోని రామవరం గోధుమవాగు వంతెన వద్ద జాతీయ రహదారి విస్తరణలో భాగంగా నిర్మిస్తున్న కొత్త వంతెన నిర్మాణ పనుల్లో ఎలాంటి రక్షణ చర్యలు పాటించకుండానే పనులు చేస్తున్న కార్మికులను 'సాక్షి' కెమెరా క్లిక్ మనిపించింది.

– సాక్షి ఫొటో జర్నలిస్ట్, భద్రాద్రి కొత్తగూడెం.

రవాణా రంగ కార్మికులను దోచుకుంటున్న ప్రభుత్వం

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని



సమావేశంలో మాట్లాడుతున్న కూనంనేని సాంబశివరావు

సూపర్‌బజార్(కొత్తగూడెం): జరిమానాల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణారంగ కార్మికులను దోచుకుని ఖజానా నింపుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ఆరోపించారు, స్థానిక శేషగిరి భవన్‌లో బుధవారం జరిగిన ఏఐటీయూసీ అనుబంధ ఆటోవర్కర్స్ యూనియన్ డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉన్న జరిమానాలతో నాలుగురెట్లు పెంచి వాహనదారులకు నరకం చూపిస్తున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురాకపోవడంతో ఆటో, లారీ, టాక్సీ డ్రైవర్లు, యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వాటిపై 57 శాతం పన్నులు వసూలు చేస్తు ప్రజలను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందన ధరలను జీఎస్టీ పరిధిలోకి చేరిస్తే ధరలు రెండింతలు తగ్గుతాయనే కుట్రతోనే జీఎస్టీలో చేర్చలేదని విమర్శించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన 30మంది ఆటో కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎస్కే సాబీర్ పాషా, కంచర్ల జమలయ్య, సూరిబాబు, భాస్కర్, జోసఫ్, హరినాథ్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే బంగారు భవిష్యత్



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

పాల్వంచ డీఎస్పీ శ్రీనివాసులు

పాల్వంచ: పుస్తక పఠనంతోనే బంగరు భవిష్యత్ ఉంటుందని, సమాజం ముందుకు సాగేందుకు అనేక విషయాలపై అవగాహన కలుగుతుందని పాల్వంచ డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి (స్వేరో జ్ఞాన దినోత్సవం) పురస్కరించుకుని జిల్లా స్వేరో ఆధ్వర్యంలో టీటీడబ్ల్యూడీసీ, సెల్ఫ్ మేనేజ్ మెంట విద్యార్థులతో కలిసి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం సీకాలనీ సెంటర్‌లో మానవహారం, సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సంజీవయ్య, స్వేరో మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు రాజేశ్వరి, జిల్లా అధ్యక్షులు గోర్ల వీరబాబు, మహిళా అధ్యక్షురాలు కందుల వసంత, జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇనపనూరి కుమార్, రాంబాబు, వీరయ్య, హరిబాబు, శ్రీనివాస్, నాగరాజు, శేషు, వెంకటేష్, ప్రసాద్, రత్నకుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

రౌడీషీటర్లకు సీఐ కౌన్సెలింగ్



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ కుమారస్వామి

కొత్తగూడెంఅర్బన్: జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు డీఎస్పీ ఎస్.ఎం.అలీ ఆధ్వర్యంలో కొత్తగూడెం వన్‌టౌన్ సీఐ కుమారస్వామి రౌడీషీటర్లకు బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ కుమారస్వామి మాట్లాడుతూ సత్ప్రవర్తనతో మెలుగుతూ శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసులకు సహకరించాలని సూచించారు. అందరూ కష్టపడి పని చేసుకుని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. ప్రవర్తనలో మార్పు వచ్చిన రౌడీషీటర్లపై ఉన్న షీట్‌ను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి తీసివేస్తామని తెలిపారు.

ఠాణాకు ఎస్సై నియామకమేదీ..!



పాల్వంచరూరల్ పోలీస్ స్టేషన్

పాల్వంచరూరల్: పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్‌కు ఎస్సై లేక వెలవెలబోతుంది. రూరల్ ఎస్సై సత్యనారాయణకు సీఐగా ఉద్యోగోన్నతి రావడంతో ఏటూర్ నాగారం సీఐగా బదిలీ అయ్యారు. ఆయన ఆదివారం రిలీవ్ అయ్యారు. దీంతో ఎస్సై పోస్టులో మరో ఉన్నతాధికారులు నియమించకపోవడంతో ఖాళీ ఏర్పడింది. ఎస్సై పోస్టు భర్తీ కాకపోవడంతో పలు కేసులు సకాలంలో పరిష్కారం జరగక పెండింగ్‌లో పడుతున్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో పెట్రోలింగ్ కరువైంది.

ఎవ్వరికి పోస్టింగ్ ఇవ్వలేదు.. సీఐ రాఘవేంద్రరావు

రూరల్ ఎస్సై సత్యనారాయణ ఉద్యోగోన్నతిపై వెళ్లిన తర్వాత ఇంత వరకు ఎవరికి పోస్టింగ్ ఇవ్వలేదు. తానే పర్యవేక్షిస్తున్నాను.

వాహన వివరాలు వెబ్‌సైట్‌లో నమోదు తప్పనిసరి

- వాహన డ్రైవర్ల పేర్లు రిజిస్టర్ చేసుకోవాలి
- లేని పక్షంలో ఇబ్బందులు తప్పవు
- జిల్లా రవాణాధికారి బి.కృష్ణారెడ్డి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా రవాణాధికారి కృష్ణారెడ్డి

పాల్వంచ: జిల్లాలోని వాహన యజమానులంతా తమ వాహనాల వివరాలను రాష్ట్ర కార్మిక శాఖ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా రవాణాధికారి బి.కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్‌లో మోటార్ ట్రాన్స్ ఫోర్ట్ వర్కర్స్ యాక్ట్ 1961పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ వాహనాల వివరాలను httplabourtelangana. gov. in నందు నమోద్ చేసువాలని లేని పక్షంలో ఆ వాహనాలకు సంబంధించిన ఏ విధమైన పనులు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ కంప్యూటర్లు అనుతించవని అన్నారు. వాహన నమోదు లేనిపక్షంలో తాత్కాలిక పర్మిట్, పర్మిట్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఓనర్ షిప్ ట్రాన్స్‌ఫర్, డూప్లికేట్ ఆర్సీ, రుణాల తీసుకునేందుకు ఆస్కారం ఉండదన్నారు. దీనిని గమనించి వాహనదారులు వాహనాల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చుకోవాలని, లేనిపక్షంలో వాహన యజమానులకు నష్టం అనే విషయాన్ని గమనించాలన్నారు. వాహన తనిఖీల్లో ఆన్‌లైన్ లేక పోతే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి లారీ, ఇతర పెద్ద వాహనాలకు సంబంధించి ఇద్దరు డ్రైవర్ల చొప్పున రిజిస్టర్ చేసుకోవాలని, దీని వల్ల భవిష్యత్‌లో ఎలాంటి ప్రమాదాలు జరిగినా వారికి డిపార్ట్‌మెంట్ పరంగా బెనిఫిట్స్ అందే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో ఇన్స్‌పెక్టర్ విజయశాంతి, లారీ ఓనర్స్, టిప్పర్స్ అసోసియేషన్ నాయకులు రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే కేసులు, వస్తువుల జప్తు



ట్రాఫిక్ ఎస్సై కౌన్సిలింగ్ ఇస్తున్న దృశ్యం


కొత్తగూడెంఅర్బన్:

పట్టణంలో ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే వారిపై కేసులతో పాటు వారికి సంబంధించిన వస్తువుల జప్తు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ అన్నారు. బుధవారం కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు, డీఎస్పీ ఎస్‌ఎం.అలీ ఆధ్వర్యంలో స్థానిక సూపర్ బజార్ సెంటర్, ఎంజీ రోడ్డు, పెద్ద బజార్, చిన్న బజార్, లేపాక్షి రోడ్డులలో ఫుట్ పాత్‌లను ఆక్రమించిన వారి, ట్రాఫిక్‌నకు అంతరాయం కలిగేలా చేసిన పది మంది మీద కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ చేసి కోర్డులో హాజ రుపర్చడం జరిగింది. అంతేకాక మళ్లీ ఈ విధ ంగా చేస్తే ఎఫ్ఆర్ఐ నమోదు చేసి, వస్తువుల జప్తు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో పుత్‌పాత్ ఆక్రమణదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.




అరచేతిలో ఆధునిక బోధన

ఈ చదువులొచ్చే..



వైరా: విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు అనేక నూతన పద్ధతులు అందుబాటులోకి వస్తున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కొంగొత్త విధానాలు ఆవిష్కృతమవుతున్నాయి. బోధనలో ఆధునిక పోకడలకు దీటుగా కొత్త పరిజ్ఞానంతో పాఠాలు చెప్పేందుకు, మరింత మెరుగు పరిచేందుకు కొత్త కొత్త యాప్స్ రూపొందుతున్నాయి. పిల్లలకు ఆధునిక పద్ధతుల్లో బోధన అందించే దిశగా సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో యాప్‌ను రూపొందించారు. ఈ–లెర్నింగ్ పేరిట స్మార్ట్‌ఫోన్‌లోని ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంటే..ఉన్నత పాఠశాల స్థాయిలోపు విద్యార్థులకు ఉపయోగపడే అనేక వీడియోలు ఇందులో ఉంటాయి. 1నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో గణితం, ఈవీఎస్, 6–10వ తరగతి వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో అన్ని సబ్జెక్టులతో పాటు వృత్తి, విద్యా కోర్సులు (టైలరింగ్, చిత్ర లేఖనం, ఎలక్ట్రికల్ వర్క్స్, మొబైల్ రిపేరింగ్, కార్పెంటరీ, ప్లంబింగ్) తదితరాలను నేర్చుకునే వీడియోలను పొందుపరిచారు. 10వ తరగతి లోపు విద్యార్థులకు సంబంధించిన అన్ని పాఠ్యాంశాలు తేలికగా అర్థమయ్యేలా వీడియోల రూపంలో పొందుపరిచారు. ఒత్తం 2,507 క్లిప్పింగ్‌లు ఉన్నాయి. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి గేయాలు, ఆంగ్లమాధ్యమ పాఠ్యాంశాలను పొందుపరిచారు. గతంలో వీటి కోసం వివిధ వెబ్‌సైట్‌లను సందర్శించాల్సి వచ్చేది. తల్లిదండ్రులు కూడా ఈ యాప్‌ను ఉపయోగించి ఇంటి వద్దనే పిల్లలకు పలు విషయాలను నేర్పించవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉపయోగపడే గేయాలు, నీతి కథలు కూడా ఇందులో అందుబాటులో ఉన్నాయి. పరీక్షలకు సిద్ధమయ్యే వారు ఉపయుక్తంగా ఉండేలా తీర్చిదిద్దారు.



నేర్చుకునే అంశాలు ఇలా..

- కంప్యూటర్ ఎంఎస్ ఆఫీస్
- గణితం, ఆంగ్లం పాఠాలు
- వివిధ సబ్జెక్టులపై విశ్లేషణలు
- ఆర్ట్, క్రాఫ్ట్ విభాగంలో గృహాలంకరణ
- బహుమతి వస్తువులు తయారీ
- గ్రీటింగ్, ఫినాయిల్, సబ్బులు,
- కొవ్వొతుల రూపకల్పన
- పేపర్ ప్లేట్ల తయారీ



చీరలంటే మగువలకు ఎంతిష్టమో.. మరి
అబ్బా ఎంత బాగున్నాయోనని మనసు
రంగు రాళ్లతో ఎంతో ఓర్పుతో తీర్చిదిద్ది క
ఆ అందమే వేరని ఆనందంగా చెబుతున్నా
పెళ్లిళ్లు, శుభకార్యాలప్పుడు వీటితోనే ప్రత్యేక
ముచ్చటపడుతున్నారు. లక్నో నుంచి వచ్చి కొ
పలువురు ఉపాధి పొందుతూ..సరికొత్త శైలిలో

ఆ కుట్టు



రంగురాళ్లతో నెమలిపించం డిజైన్







పూర్తిగా ముత్యాలు, చమ్కీల బ్లౌజ్

చుంచుపల్లి:

మొన్నటి దాకా ఎంబ్రాయిడరీ పని చేయించిన చీరలు, జాకెట్లను ఆదరించిన మహిళలు..ఇప్పుడు మగ్గం వర్క్ బ్లౌజ్‌ల వైపు ఆకర్షితులవుతున్నారు. కొత్తగూడెం పట్టణంలో ఈ పనికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో ప్రాంతానికి చెందిన వారు మగ్గంపని నైపుణ్యం కలిగి ఉండడంతో వారిని పిలిపించి బ్లౌజ్ సెంటర్ల వారు డిజైన్లు వేయిస్తున్నారు. డిజైనర్లకు దినసరి వేతనం, పీస్ వర్కులాగా పనులను అప్పగించి మహిళలకు కావాల్సిన డిజైన్లను వారికి తగ్గ ధరల్లో వేస్తుంటారు. ఇళ్లలో టైలరింగ్ చేసేవారు సైతం బ్లౌజులపై వివిధ రకాల డిజైన్లను వేయించి అందిస్తున్నారంటే ట్రెండ్ ఏ మేరకు విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా శుభకార్యాలు, పెళ్లిళ్లు, పండగ సందర్భాల్లో మగ్గం వర్క్‌కు మంచి గిరాకీ ఉంటోంది. ప్రత్యేకంగా కనిపించేందుకు ఆకర్షణీయమైన డిజైన్లు వేయిం






చీరలు, బ్లౌజ్ వస్త్రాలపై చమ్కీ, రంగురాళ్ల డిజైన్లు వేస్తున్న లక్నో డిజైనర్లు

ం సరికొత్త డిజైనర్ శారీలు, బ్లౌజులయితే..
పారేసుకుంటారు. ముత్యాలు, పూసలు,
కుట్టిన వస్త్రం కట్టుకుంటే
్నరు నేటి మహిళామణులు.
త వస్తుందని
త్తగూడెంలో ఈ డిజైన్ పనితో
యూపొందిస్తూ ఆకట్టుకుంటున్నారు.



కునేలా..

మగ్గంపై చీరలు, జాకెట్ల డిజైన్లకు మంచి ఆదరణ



రంగుల వస్త్రాలతో బంజార డిజైన్ జాకెట్

చుకునేందుకు ఎంత ఖర్చుకైనా మహిళలు నేడు వెనకాడట్లేదు. మగ్గంపై వస్త్రాన్ని అమర్చుకుని చిన్న స్ప్రింగ్‌లు, ముత్యాలు, పూసలు, వివిధ రకాల రంగు రాళ్లతో కావాల్సిన విధంగా డిజైన్లను తీర్చిదిద్దుతారు. బ్లౌజుపై మగ్గం వర్క్ వేయాలంటే మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అలా తయారైన వస్త్రాన్ని ధరించేందుకు వీలుగా బ్లౌజ్ కుట్టాలంటే మరో వారం రోజులు పడుతుంది. మగ్గం వర్క్ డిజైన్‌ను బట్టి రూ.500 నుంచి రూ.10,000 వరకు ఖర్చవుతుంది. ఇక టైలర్లు దీనిని కుట్టేందుకు రూ.300 నుంచి రూ.1,000 వరకు తీసుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే చీర ఖరీదుకంటేబ్లౌజుకు అయ్యే ఖర్చు ఎక్కువగాఉంటుంది.



ఇది చాలా ప్రత్యేకం..



ఫంక్షన్లలో ప్రత్యేకంగా కనిపించాలంటే కట్టుకున్న చీరతోపాటుగా బ్లౌజ్ కూడా ఆకర్షణీయంగా ఉండాలి. వివిధ రకాల డిజైన్లు, మోడళ్లతో వెళ్లినప్పుడు కలిగే ఆనందం చెప్పలేం. అందువల్ల ఖర్చుకు వెనకాడం. ప్రస్తుతం మగ్గం వర్క్ ట్రెండ్ బాగా కొనసాగుతోంది.
– పి.విజయ, గృహిణి

డిమాండ్ ఉంది..



ప్రస్తుతం మగ్గం వర్కుకు బాగా డిమాండ్ ఉంటోంది. చిన్నా, పెద్ద తేడా లేకుండా మగ్గం వర్క్ వస్త్రాలపైనే ఆసక్తి చూపుతున్నారు. వివాహ శుభకార్యాల సమయాల్లో వీటినే ఎక్కువగా ధరిస్తున్నారు. ఈ చీరలు ఎంతో అందంగా కనిపిస్తుంటాయి.
– ఎం.సరిత, టైలర్, కొత్తగూడెం

నాకెంతో ఇష్టం..



చీరలు, బ్లౌజులపై ప్రస్తుతం ఎక్కువగా మగ్గం వర్క్ పనితనం కనిపిస్తోంది. ఈ శారీలు, బౌజులు చాలా అందంగా ఉంటాయి. అందుకే ఇవంటే నాకెంతో ఇష్టం. యువతులు లంగా, ఓణీలపై కూడా ఈ డిజైన్లను వేయిస్తున్నారు.
– లక్ష్మీప్రియ, కొత్తగూడెం

జాకెట్ డిజైన్లే ఎక్కువ..



మహిళలు మగ్గం వర్క్ డిజైన్లను ఎక్కువగా వేయించుకుంటున్నారు. చీరల కంటే జాకెట్లంటేనే ఇష్టపడుతున్నారు. ధర డిజైన్‌ను బట్టి ఉంటోంది. ముఖ్యంగా ఫంక్షన్ల సమయాల్లో ఈ డిజైన్ దుస్తులు కట్టుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. – సీహెచ్.సరిత, డిజైనర్

నువ్వా.. నేనా

నేడు ఫైనల్స్



పోటాపోటీగా ఆడుతున్న క్రీడాకారులు

ఖమ్మంస్పోర్ట్స్: తెలంగాణ రాష్ట్రస్థాయి నాలుగో సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. బుధవారం రెండో రోజు మ్యాచ్‌ల్లో క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడగా తమ ప్రత్యర్థులపై విజయం సాధించి రంగారెడ్డి, హైదరాబాద్ వరంగల్ సెమీస్ దశకు చేరాయి. పురుషులు, మహిళల మ్యాచ్‌లు జోరుగా కొనసాగుతుండడంతో క్రీడాభిమానులు ఆసక్తికరంగా తిలకించారు. పెవిలియన్ గ్రౌండ్‌లో కళకళాలాడుతుండగా, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనోత్తేజంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పించారు. లీగ్ మ్యాచ్‌లు తుదిదశకు చేరడంతో గురువారం నుంచి సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు.

పురుషుల విభాగంలో..

వరంగల్–నల్లగొండపై 45–32 స్కోరు తేడాతో గెలిచింది. హైదరాబాద్– మహబూబ్‌నగర్‌పై 98–38 స్కోరు తేడాతో, కరీంనగర్–మెదక్‌పై 71–26 స్కోరు తేడాతో, నిజామాబాద్–నల్లగొండపై 44–37 స్కోరు తేడాతో, రంగారెడ్డి– వరంగల్‌పై 92–74 స్కోరుతేడాతో, హైదరాబాద్–ఖమ్మంపై 75– 26 స్కోరు తేడాతో, రంగారెడ్డి–నిజామాబాద్‌పై 81–30 స్కోరు తేడాతో, వరంగల్– మెదక్ పై 56–43 తేడాతో గెలుపొందాయి.

మహిళల విభాగంలో..

మహబూబ్‌నగర్ – నల్లగొండపై 38–16 స్కోరు తేడాతో గెలిచింది. రంగారెడ్డి–నిజామాబాద్‌పై 33–06 స్కోరు తేడాతో, మెదక్–కరీంనగర్‌పై 38–21 స్కోరు తేడాతో, కరీంనగర్ –వరంగల్‌పై 37–18 స్కోరు తేడాతో రంగారెడ్డి –ఖమ్మంపై 73–42 స్కోరు తేడాతో, మెదక్ –వరంగల్‌పై 33–19 స్కోరు తేడాతో, ఖమ్మం –నిజామాబాద్‌పై 45–13 స్కోరుతేడాతో, ఖమ్మం–కరీంనగర్‌పై 48–47 స్కోరు తేడాతో, హైదరాబాబాద్–మహబూబ్‌నగర్–53–11 స్కోరు తేడాతో, హైదరాబాద్–నల్లొగొండ పై 40–08 స్కోరు తేడాతో వరుస విజయాలు సాధించాయి.



ఖమ్మం -కరీంనగర్ మహిళల మ్యాచ్



వరంగల్- మెదక్ జట్ల మ్యాచ్

ఇల్లెందు ఏరియా ఆస్పత్రిని ఎత్తివేసేందుకు సింగరేణి యాజమాన్యం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైద్యులతో కాల్ డ్యూటీలు చేయిస్తోంది. త్వరలో 21 ఇన్‌క్లైన్ భూగర్భ గని మూసివేత నేపథ్యంలో ఏరియా ఆస్పత్రికి ఎసరు పెట్టారని కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

☆ సింగరేణి దవాఖానాలో వైద్యులకు షిఫ్టులు రద్దు
☆ కాల్ డ్యూటీలతో రోగులకు చికిత్స
☆ ఆందోళనకు సన్నద్ధమవుతున్న కార్మిక సంఘాలు

ఇల్లెందు ఆస్పత్రి ఎత్తివేత?



ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాల

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం):

సింగరేణి ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాలను ఎత్తివేసేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే వైద్యశాలలోని వైద్యులకు షిఫ్టుల రద్దు చేసి, కాల్ డ్యూటీ(షిఫ్టులవారీగా కాకుండా పిలిస్తే ఆస్పత్రికి వచ్చే సేవలందించడం)లను అమలు చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇన్‌పేషెంట్ల సంఖ్య తగ్గిపోయిందనే కారణంతో ఇటీవల వంటగదిని మూసివేశారు. ఇల్లెందు ఏరి యా జేకేకాలనీ షుగర్ రోగులు ఏరియా వైద్యశాలకు రాకుండా జేకేకాలనీలో గల డిస్పెన్సరీలోనే ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు చేపట్టారు. వైద్యశాలలో నలుగురు వైద్యులు, ఒక డీవైసీఎం పనిచేస్తున్నారు. అకస్మాతుగా యాజమాన్యం వైద్యశాలలో పలు మార్పులు చేయడంతో కార్మికులు పలు సందేహాలు నెలకొంటున్నాయి. 21 ఇన్‌క్లైన్ జీవిత కాలం ముగుస్తున్నందునే ముందస్తుగా ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు యాజమాన్యం శ్రీకారం చుట్టిందని కార్మికులు పేర్కొంటున్నారు. వైద్యశాల ఎత్తివేతపై పలు కార్మిక సంఘాల నేతలు దశలవారీ ఆందోళనలు చేపట్టేదుకు సన్నద్ధమవుతున్నారు.

వైద్యం అందని ద్రాక్షేనా..?

ఇల్లెందు ఏరియాలో సుమారు 1000 మంది కార్మికులు పని చేస్తున్నారు. దాదాపు 2వేలకు పైగా మాజీ గని కార్మిక కుటుంబాలు జీవిస్తున్నాయి. వైద్యశాలలో గుండె, చర్మ, చెవి, కంటి, ముక్కు, మూత్రపిండాలు తదితర వైద్య నిపుణులు లేకపోవడంతో కొంత మంది కార్మికులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. గత ఐదు నెలల నుంచి వైద్యశాలలో ఇన్‌పేషెంట్ల సంఖ్య సుమారు 60 నుంచి 90 మంది మాత్రమే ఉంటున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. గైనకాలజిస్టు లేకపోవడంతో గర్భిణులను కొత్తగూడెం ఏరియా వైద్యశాలకు రెఫర్ చేస్తున్నారు. ఈ క్రమంలో వైద్యశాలను ఎత్తివేస్తే కార్మికులకు, మాజీ గని కార్మికులు వారి కుటుంబాలకుకంపెనీ వైద్యం అందని ద్రాక్షగా మారనుంది.

ఆందోళనలు నిర్వహిస్తాం



21 ఇన్‌క్లైన్ మూసివేతలో భాగంగానే యాజమాన్యం మొదటగా ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వైద్యశాలను పరిరక్షించుకునేందుకు దశవారీగా ఆందోళనలు నిర్వహిస్తాం. 21 ఇన్‌క్లైన్‌ను కాపాడుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన గుర్తింపు సంఘం నేతలు.. ఏరియా వైద్యశాలను ఎత్తివేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు?

– సారయ్య, ఏఐటీయూసీ నేత

ఎత్తివేతను అడ్డుకుంటాం



ఏరియా వైద్యశాలను ఎత్తివేతను యూనియన్ ద్వారా అడ్డుకుంటాం. గని గత ఏడాదిలోనే 21 ఇన్‌క్లైన్‌ను యాజమాన్యం మూసివేసేందుకు యత్నించగా మా యూనియన్ ద్వారానే అడ్డుకున్నాము. యాజమాన్యం గనిని మూసివేస్తే సహించేదిలేదు.

–లింగాల జగన్నాథం, టీబీజీకేఎస్ నేత

ఐక్యంగా పోరాడాలి



యాజమాన్యం ఏరియా వైదశాలను ఎత్తివేసేందుకు పూనుకుంది. వైద్యశాల అనంతరం క్రమకమంగా ఇతర శాఖలు కూడా మూసివేసేందుకు చర్యలు తీసుకుంటోంది. కార్మిక సంఘాలన్ని ఐక్యంగా పోరాడి వైద్యశాల ఎత్తివేతను అడ్డుకోవాలి.

–మీరా, సింగరేణి డ్రైవర్స్,
ఈపీ ఆపరేటర్స్ సంఘం నేత

వైద్యశాల ఎత్తివేత అవాస్తవం



ఏరియా వైద్యశాలను ఎత్తివేయడం అవాస్తవం. ఇప్పటి వరకు యాజమాన్యానికి అలాంటి ఆలోచనే లేదు. వైద్యశాలకు వచ్చే ఇన్‌పేషెంట్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోవడం వల్లనే యాజమాన్యం డాక్టర్లకు కాల్ డ్యూటీ, వంటగది మూసివేత తదితర చర్యలు చేపట్టింది. కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– కందుకూరి లక్ష్మీనారాయణ, ఏరియా జీఎం

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు, తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన యూనియన్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. హామీల అమలుకు పోరాటం చేయనున్నట్లు తెలిపారు. 10వ వేజ్ బోర్డ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని ఈ నెల 17న జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. టీబీజీకేఎస్ గెలిచి మూడు నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు సీఎంపీఎఫ్, పెన్షన్ ఆర్డర్ కాపీ, ఇతర టర్మినల్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ఏఐటయూసీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దమ్మాలపాటి శేషయ్య, నాయకులు నామ వెంకటేశ్వరరావు, బరిగెల సాయిలు, గుత్తుల సత్యనారాయణ, బందెల నర్సయ్య, వంగా వెంకట్, రాంగోపాల్, డి రాజారాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గట్టయ్య

సేవా కోసం ప్రత్యేక వెబ్‌సైట్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సేవా సభ్యుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు పి క్రిష్ణవేణి కొండయ్య తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో బుధవారం సేవా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సేవా అధ్యక్షురాలు క్రిష్ణవేణి కొండయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతి ఏటా సేవా ఆధ్వర్యంలో పలు రకాల సేవ, సామాజిక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలు, సమీప గ్రామాల యువత, మహిళల కోసం ప్రత్యేక వృత్తి శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని వెల్లడించారు. వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు వెబ్‌సైట్ ప్రారంభించామన్నారు. బెల్లంపల్లిలో జరిగిన క్రీడల్లో భూపాలపల్లికి చెందిన సేవా సభ్యురాలు ప్రమీల బహుమతి సాధించటం పట్ల అభినందించారు. సేవా కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ మధార్‌సాహెబ్, ఎండీ మతీన్, సేవా కార్యదర్శి పుష్పలత, సహాయ కార్యదర్శి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ వర్కర్ల నోటిఫికేషన్ రద్దు చేయాలి


జీఎం ఆనందరావుకు వినతి పత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం):

సింగరేణి యాజమాన్యం బదిలీ వర్కర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, ఆ ఉద్యోగాలను ఆదివాసీలకే ఇవ్వాలని కోరుతూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మంగళవారం తెలంగాణ ఆదివాసీ స్టూడెంట్స్ నిరుద్యోగ ఐక్యకార్యచరణ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం జీఎం (పర్సనల్) ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లెందు, మణుగూరు, ఆదిలాబాద్‌లలోని సుమారు 532 ఆదివాసీ భూ నిర్వాసిత కుటుంబాలకు జీఓ ఎంఎస్ నంబర్ 34 ద్వారా బదిలీవర్కర్లు ఉద్యోగాలు ఇస్తామని సింగరేణి అధికారులు హామీ ఇచ్చారని అన్నారు. 2014 నవంబర్‌లో జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో సమావేశంలో కూడా ఇందుకు ఒప్పుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి, ఆదివాసీలకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు బట్ట రామకృష్ణ, కోడెం రామనాథం, కొమరం శంకర్, జోగ సంపత్, ముక్తి రామకృష్ణ, పద్దం శ్రీనివాస్, కొర్స శరత్‌బాబు, బంగారు రవి, పూసం సుధీర్, తుమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుద్ధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.


ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు


ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :

నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్ల పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.





నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.



మన కొత్తగూడెం
సాక్షి
భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | జనవరి | 4 | 2018

వెండితెర



తెలుగు:
ఆక్సిజన్: మహేశ్వరి, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), లచ్చి: విశ్వరూపా, డీటీఎస్ (కొత్తగూడెం). జవాన్: దుర్గా, ఎ/సి, డీటీఎస్ (కొత్తగూడెం), ఖాకీ: శ్రీవెంకటేశ్వర, (పాల్వంచ), సప్తగిరి ఎల్ఎల్బీ: శ్రీపూర్ణ (కొత్తగూడెం), గృహం: వేణుగోపాల్ (పాల్వంచ), లండన్ బాబులు శాంతి, (పాల్వంచ), తొలి పరిచయం: పరమేశ్వరి (కొత్తగూడెం)

‘నవభారత్’ మురుగు కంపు

రోడ్లపైనే పారుతున్న మురుగు • పట్టించుకోని అధికారులు


రోడ్డుపై పారుగుతున్న మురుగు నీరు

పాల్వంచ: మున్సిపాలిటీ పరిధిలోని నవభారత్ ఏరియా వాసుల సమస్యలపై అధికారులు దృష్టి సారించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఏరియాలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు లేక ఇబ్బందులు పడుతున్నారు.నవభారత్ ఏరియాలోని గాంధీనగర్, కేసీఆర్‌నగర్, మంచికంటి నగర్, సోనియా నగర్, శేఖరం బంజర తదితర ప్రాంతాల్లో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. ఎత్తు పల్లాలతో, గుంటల మయంగా అనేక వీధులు దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీలు లేక గృహాల మధ్యే మురుగు నీరు పారుతుండటంతో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రులు పాలవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. స్థానికుల నుండి ఇంటి పన్నులు కట్టించుకున్నారే తప్ప అభివృద్ధిపై నిధులు విదల్చడం లేదనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. నవభారత్ ఏరియా వాసులు మంచినీటి ఇబ్బందులు తీరడం లేదు. పైపులైన్లు లేని కారణంగా అనేక ప్రాంతాలకు త్రాగు నీరు లేక అవస్థలు పడుతున్నారు. కిన్నెరసాని మంచినీటిని 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొత్తగూడెం తరలిస్తున్నారు కానీ పక్కనే ఉన్న నవభారత్ ఏరియా వాసులకు ఇంటింటికి పైపులైన్ మాత్రం ఏర్పాటు చేయడం లేదని పలువురు వాపోతున్నారు.

ఘనంగా సావిత్రి బాయిపూలే జయంతి


పాల్వంచరూరల్: పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం


కొత్తగూడెం: ఇందిరానగర్ పాఠశాలలో..

పాల్వంచరూరల్: తెలంగాణ లబ్ధిదారుల పౌర సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో కొమరంబీమ్ కమ్యూనిటీ హాల్లో జరిగిన కార్యక్రమంలో సావిత్రి బాయిపూలే చిత్రపటానికి టీఎల్పీఎస్ఎస్ అధ్యక్షుడు తుళ్లూరి సత్యనారాయణ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు అంకినేని ప్రసాద్ పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాము, వెంకటేశ్వర్లు, భద్రాచారి, సత్యనారాయణ, రమేష్, రాజారావు, రంజిత్‌కుమార్, సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరానగర్ పాఠశాలలో..

సాక్షి, కొత్తగూడెం: లక్ష్మీదేవిపల్లి మండలం ఇందిరానగర్ కాలనీలోగల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దేశ తొలి మహిళా ఉపాధ్యాయని సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ ఎ.అనిల్ కుమార్, అరుణ, కళావతి, భవాని, విజయ, అంజలి పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో..

కొత్తగూడెంరూరల్: సావిత్రిబాయి 187 వ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో రామవరం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. . తొలుత సావిత్రిబాయి చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.రజాక్, జెడ్పీటీసీ గిడ్ల పరంజోతి రావు, కాసుల వెంకట్, ఎమ్డీ గౌస్, ఎమ్డీ అన్వర్‌పాషా, సకినాల వెంకన్న, జానిపాషా, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ..

కొత్తగూడెంఅర్బన్: బీజేపీ పట్టణ అధ్యక్షుడు యర్రా కామేష్ ఆధ్వర్యంలో బూడిదగడ్డలో బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వంగా రవిశంకర్, మల్లేష్, ఆదిమూల రాములు, నాగుల రవికుమార్, కందుల విష్ణువర్ధన్, రావుల ప్రవీణ్‌కుమార్, యువమోర్చా నాయకులు సాయి, తేజ, హరికృష్ణ పాల్గొన్నారు.


కొత్తగూడెంరూరల్: కాంగ్రెస్ కార్యాలయంలో..


కొత్తగూడెంఅర్బన్: బీజేపీ ఆధ్వర్యంలో..

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

సుజాతనగర్: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్థానిక పోలీస్‌లు బుధవారం పట్టుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఎస్సై రతీష్ తెలిపిన వివరాలిలా.. మండలంలోని ఎదుళ్లవాగు నుంచి కోటేశ్వర రావు అనే ట్రాక్టర్ యాజమాని అక్రమంగా ఇసుకను ట్రాక్టర్‌లో తరలిస్తున్నాడు. సుజాతనగర్ సమీపంలో పోలీస్‌లు అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

కలెక్టర్‌రేట్ నిర్మాణం విరమించుకోవాలి

కొత్తగూడెంరూరల్: కాకతీయ యూనివర్సిటీ కళాశాల స్థలాన్ని కలెక్టరేట్ భవన సముదాయానికి ఇవ్వడాన్ని వ్యతిరేకంగా ఉద్యమిస్తామని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్, నవతన్, వల్లాల భారత్ తెలిపారు. స్థానిక అంబేడ్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ యూనివర్శిటీ స్థలంలో కలెక్టరేట్ నిర్మిస్తే అమరణ దీక్ష చేస్తామన్నారు. ఈ సమావేశంలో నాయకులు చిల్‌కిట్ ప్రాన్సిస్ పాల్గొన్నారు.

‘ఈ పాస్’ ద్వారానే సరుకులు పొందాలి

పాల్వంచ: రేషన్ దకాణాల్లో ఈ పాస్ మిషన్ల ద్వారా రేషన్ సరుకులు పొందాలని తహసీల్దార్ గనియా అన్నారు. బుధవారం పట్టణంలోని బొల్లేరుగూడెం వర్తక సంఘం భవనం వద్ద ఉన్న రేషన్ దకాణంలో ఈ పాస్ మిషన్ ద్వారా రేషన్ సరుకుల పంపిణీని తహసీల్దార్ గనియా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అనిల్, రేషన్ షాపు అసోసియేషన్ నాయకులు పెండ్యాల కృష్ణమూర్తి, ఎస్వీఆర్కే ఆచార్యులు, కూరచంద్రం, నెమలిపురి రాజేష్ పాల్గొన్నారు.

8న పెద్దమ్మతల్లి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

పాల్వంచరూరల్: మండల పరిధిలోని పెద్దమ్మతలి ఆలయంలో ఈ నెల 8వ తేదీన ఉదయం 9 గంటల నుంచి హుండీ ఆదాయం లెక్కింపు జరుపనున్నట్లు ఈఓ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

Zone Guide

ఇంక్రిమెంట్లు విడుదలపై హర్షం

పాల్వంచ: సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు రాంబాబు అండ్ అదర్స్ 36 మంది కేటీపీఎస్ సిబ్బందికి నోషనల్ ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు కల్పించడం పట్ల తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయీస్ (1535) నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కేటీపీఎస్ కర్మాగారంలో టీఎస్ జెన్‌కో డైరెక్టర్ సీ.రాధకృష్ణ, సీఈ జె.సమ్మయ్యను కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఏ వజీర్, రాము, కొర్రా వెంకట్ నాయక్, విజయ కుమార్, దానం నర్సింహారావు, వెంకట సోములు, ఎ.వెంకటేశ్వర్లు, ఎస్‌డి.రఫీ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం క్లబ్‌లో వృద్ధులకు, దివ్యాంగులకు, విద్యార్థులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. అయితా రాజేశ్వరరావు, పార్వతమ్మ షష్టిపూర్తి కార్యక్రమం సందర్భంగా అయితా విశ్వేశ్వరరావు, ప్రకాశరావు, రవి వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కో ఆర్డినేటర్ పల్లపోతు శ్రీనివాసు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కోనేరు పూర్ణచందర్‌రావు, కొత్తూరు రమేష్, గుండా శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, కొదుమూరి శ్రీను, కంభంపాటి రమేష్, వీరభద్రం, పల్లపోతు రమేష్, ఆర్యవైశ్య పట్టణ వ్యాపారులు గుడాల అచ్యుతం, అనంతం తదితరులు పాల్గొన్నారు.

రేణుక, ఎడవల్లికి పాలాభిషేకం

కొత్తగూడెంరూరల్: నియోజకవర్గంలోని పలు గ్రామాలకు రూ.90 లక్షలు అంతర్గత రహదారులకు నిధులు మంజూరు చేసిన సందర్భంగా, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవల్లి కృష్ణ ఫ్లెక్సీలకు చుంచుపల్లిలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు దుంపల ఓంప్రకాశ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాళోత్ కోటేశ్ నాయక్, వీరబాబు, నాయకులు మాన్‌సింగ్ నాయక్, భాను ప్రసాద్, రమేష్ ఉన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా

పాల్వంచ: స్థానిక నవనగర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ హనుమత్ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కొత్తగూడెం సేవా సమితి సభ్యులు జూపూడి చిరంజీవులు, విశ్వహిందు పరిషత్ నాయకులు అత్తులూరి రాము, ఎంజీఎం ప్రసాద్, రావెళ్ళ ప్రేమ్‌కుమార్, రావెళ్ళ ప్రేమ్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

జూలూరుపాడు: బచ్చలకోయగూడెం ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓ వెంకట్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, రిజిష్టర్లను పరిశీలించారు. అదేవిధంగా త్రీఆర్స్ ప్రొగ్రామ్ అమలు తీరుతెన్నులను ప్రధానోపాధ్యాయుడు వెంకయ్యను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సామర్థ్యాలను ఎంఈఓ పరీక్షించారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.


జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.
కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.

5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి


A


B


C


D

జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?

1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?

1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన–కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్–2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్–2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్–2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్–2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్దాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్–2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్–2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్–2012)*
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్–2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూపూ వాదం – కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా ‘అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల’ తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL
SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి





ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

టీ20 లీగ్ ప్రారంభం

తొలిరోజు మ్యాచ్‌లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లా జట్ల విజయం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చేకూరి వెంకట్

సూపర్‌బజార్ (కొత్తగూడెం):

స్థానిక ప్రకాశం స్టేడియంలో బుధవారం జి.వెంకటస్వామి (కాకా) మెమోరియల్ టీ20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ గౌరవ కార్యదర్శి చేకూరి వెంకట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.

భద్రాద్రి కొత్తగూడెం జట్టు విజయం

టోర్నమెంట్‌లో మొదటి మ్యాచ్ భద్రాద్రి కొత్తగూడెం–సూర్యాపేట జిల్లా జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచిన భద్రాద్రి కొత్తగూడెం జట్టు బ్యాటింగ్ ఎంచుకొని 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. సత్యం 52, నందురెడ్డి 40, సాయికుమార్ 33, డేవిడ్ రిచర్డ్స్ 28 పరుగులు సాధించారు. సూర్యపేట జట్టు బౌలర్లు శివేందర్ మూడు వికెట్లు తీశాడు. అనంతరం 195 పరుగుల విజ య లక్ష్యంగా బరిలోకి దిగిన సూర్యాపేట జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 94 పరుగులకే కుప్పకూలింది. బి.అనిల్ 32 పరుగులు సాధించాడు. భద్రాద్రి కొత్తగూడెం జట్టు బౌలర్లు సాయివంశీ 5 వికెట్లు, నందురెడ్డి 3 వికెట్లు తీశాడు.

రెండో మ్యాచ్‌లో ఖమ్మం జట్టు విజయం

రెండో మ్యాచ్‌లో ఖమ్మం–మహబూబాబాద్ జిల్లా జట్టుపై విజయం సాధించింది. మొదట ఖమ్మం జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 195 పరుగుల భారీ స్కోరు చేసింది. శ్రీనివాస్ (56), రవిసుమంత్ (58), అభిలాష్ 30 పరుగులు చేశాడు. మహబూబాబాద్ బౌలర్ శ్రీధర్‌రెడ్డి 4 వికెట్లు తీశాడు. 196 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన మహమూబా బాద్ జట్టు 13.2 ఓవర్లకే 113 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. బి.కుమార్ 28, ఎం.నిఖిల్‌బాబు 19 పరుగులు చేయగా, ఖమ్మం బౌలర్లు జావేద్ 5 వికెట్లు సాధించగా, అభిలాష్ 2 వికెట్లు తీశాడు.

నేటి మ్యాచ్‌లు..

భద్రాద్రి కొత్తగూడెం–మహబూబాబాద్ జిల్లా జట్లు, ఖమ్మం–సూర్యాపేట జిల్లా జట్ల మధ్య మ్యాచ్‌లు గురువారం జరగనున్నాయి.

ఖాళీలిలా.. చదువులెలా..!

ఖమ్మంజెడ్పీసెంటర్

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 33 ఉన్నాయి. మొత్తం 670 మంది ఉద్యోగులకు.. 234 మంది మాత్రమే రెగ్యులర్ ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. మిగతా పోస్టుల్లో కాంట్రాక్టు, రోజువారీ, హవర్లీ బేస్‌డ్ ఉద్యోగులతో కళాశాలలను నడిపిస్తున్నారు. రెగ్యులర్ అధ్యాపకులు ఉన్న కళాశాలల్లో తరగతులు సక్రమంగానే కొనసాగుతుండగా.. కాంట్రాక్టు లెక్చరర్లు ఉన్న కళాశాలల్లో అంతంతమాత్రంగానే నడుస్తున్నాయి. పలు కళాశాలల్లో అధ్యాపకులు సమయ పాలన పాటించడం లేదనే విమర్శలున్నాయి. పరీక్షల సమయం ముంచుకొస్తున్నకొద్దీ విద్యార్థులు మరింత ఆందోళన చెందుతున్నారు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు సక్రమంగా రాకపోవడంతో సిలబస్ పూర్తికాని పరిస్థితి. కొందరు లెక్చరర్లు అనారోగ్యం పేరుతో రోజులతరబడి విధులకు ఎగనామం పెడుతున్నట్లు సమాచారం. సిలబస్ పూర్తయిన కళాశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాలంటే అధ్యాపకులు సమయపాలన పాటించాలి. కానీ.. ఏజెన్సీ ప్రాంతంలో అధ్యాపకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలొస్తున్నాయి. కళాశాలల్లో ఆఫీసు సిబ్బంది లేకపోవడంతో పరీక్షలకు సంబంధించిన పలు పనులు పెండింగ్‌లోనే ఉన్నాయి. స్కాలర్‌షిప్‌లు తదితర అంశాలను లెక్చరర్లే చూసుకోవాల్సి రావడంతో బోధన ముందుకు సాగడం లేదు.

అపరిశుభ్రంగా కళాశాలలు..

ప్రభుత్వ కళాశాలల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. కొన్నేళ్లుగా స్వీపర్లు, స్కావెంజర్లు లేకపోవడంతో మరుగుదొడ్లు దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఆవరణలు అపరిశుభ్ర వాతావరణంతో దర్శనమిస్తున్నాయి. విద్యార్థులే పరిసరాలను శుభ్రం చేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ప్రభుత్వం ప్రతినిత్యం పచ్చదనం, పరిశుభ్రతపై ప్రకటనలు చేస్తున్నప్పటికీ కళాశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో నిర్వహణ అధ్వానంగా ఉంది.

'ఉమ్మడి'లో ఇలా..

- ఖమ్మం జిల్లాలో మొత్తం 19 జూనియర్ కళాశాలలున్నాయి. వీటిలో 220 లెక్చరర్ పోస్టులకు.. 55 మంది మాత్రమే రెగ్యులర్ కాగా.. 165 మంది కాంట్రాక్టు, డెయిలీవైజ్, హవర్లీ బేస్‌డ్ లెక్చరర్లు పని చేస్తున్నారు. ఒకేషనల్ కోర్సులకు 40 మంది కాంట్రాక్ట్, 11 మంది డెయిలీవైజ్, 8 మంది హవర్లీ బేస్‌డ్ లెక్చరర్లు పని చేస్తున్నారు. 14 మంది ఫిజికల్ డైరెక్టర్లకు.. ఇద్దరు మాత్రమే రెగ్యులర్ కాగా.. 12 మంది కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు.
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మొత్తం 14 జూనియర్ కళాశాలలకు.. ఒక కళాశాలలో ప్రిన్సిపాల్ ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. 160 మంది జూనియర్ లెక్చరర్లకు.. 22 మంది రెగ్యులర్ కాగా.. 138 మంది కాంట్రాక్ట్ లెక్చరర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. 13 మంది పీడీలకు.. 13 మంది కాంట్రాక్టు పద్ధతిన పని చేస్తున్నారు. ఒకేషనల్ కళాశాలల్లో 22 మంది కాంట్రాక్ట్, 11 మంది డెయిలీవైజ్, 8 మంది హవర్లీ బేస్‌డ్ లెక్చరర్లు పని చేస్తున్నారు.


ఖమ్మం జిల్లాలో..

హోదా	పోస్టులు	రెగ్యులర్	కాంట్రాక్ట్/ కనీస వేతనం
ప్రిన్సిపాల్	19	19	–
జూనియర్ లెక్చరర్	220	55	165
పీడీ	14	02	12
లైబ్రేరియన్	16	12	04
సీనియర్ అసిస్టెంట్	16	09	07
జూనియర్ అసిస్టెంట్	07	05	02
టైపిస్టు	14	05	09
రికార్డు అసిస్టెంట్	29	26	03
ఆఫీస్ సబార్డినేట్	47	18	29

భద్రాద్రి జిల్లాలో..

హోదా	పోస్టులు	రెగ్యులర్	కాంట్రాక్ట్/ కనీస వేతనం
ప్రిన్సిపాల్	14	13	01
జూనియర్ లెక్చరర్	160	22	138
పీడీలు	13	–	13
లైబ్రేరియన్	14	09	05
సీనియర్ అసిస్టెంట్	14	–	14
జూనియర్ అసిస్టెంట్	12	08	04
టైపిస్టులు	07	02	05
రికార్డు అసిస్టెంట్	20	18	02
ఆఫీస్ సబార్డినేట్	35	12	23

ఇబ్బంది లేకుండా చూస్తాం..



ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇటీవల ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో ఖాళీల వివరాలను సేకరించింది. 200 ఖాళీలను టీఎస్‌పీఎస్సీ ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రస్తుతం ఖాళీలతో ఉన్న కళాశాలల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. – భాస్కర్, డీఐఈఓ

కేసీఆర్‌ది నియంతృత్వ పాలన





మహాసభలకు హాజరైన సీపీఎం శ్రేణులు, (ఇన్‌సెట్) మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

భద్రాచలం: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభలు భద్రాచలంలో బుధవారం ప్రారంభమయ్యాయి. ముందుగా మాజీ ఎమ్మెల్యే, సీపీఎం సీనియర్ నాయకులు కుంజా బొజ్జి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ సమస్యలపై పోరాటాలు చేసిన వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతోందని విమర్శించారు. అడవుల్లో ఖనిజ సంపద దోచుకునేందుకు పోడు భూముల నుంచి గిరిజనులను వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందన్నారు. నిధులు, నీళ్లు, కొలువుల అనే కోటి ఆశలతో తెలంగాణ తెచ్చుకున్న అన్ని వర్గాల ప్రజానీకాన్ని టీఆర్‌ఎస్ ప్రభుత్వం నిలువునా మోసం చేస్తోందన్నారు. ఇంటికో ఉద్యోగం ఏమైందని ప్రశ్నించారు. టీఆర్‌ఎస్ అధికారంలోకొచ్చాక 27 వేల ఉద్యోగాలనే ఇచ్చారని, ఇందులో 12 వేలు పోలీసులు ఉద్యోగాలేనని, ఇదంతా ఉద్యమాలను అణచివేసేందుకేనని అన్నారు.

నోట్ల రద్దే దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

దేశంలో పెద్ద నోట్ల రద్దు అతి పెద్ద కుంభకోణమని, ఆర్థిక రంగంలో ప్రధాని మోదీ ఘోరంగా విఫలమయ్యారని తమ్మినేని అన్నారు. బీజేపీ అధికారంలోకొస్తే నల్లధనం వెలికితీసి పేదోళ్ల బ్యాంకు అకౌంట్‌లో రూ.15 లక్షలు జమచేస్తామని ప్రకటించి, ఇప్పటివరకు 15 పైసలు కూడా వేయలేదని ఎద్దేవా చేశారు. పెద్ద నోట్ల రద్దుతో ధనవంతుల చేతుల్లో ఉన్న నల్లధనం బయటకు రాకపోగా, దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. అన్ని రంగాల పరిశ్రమలు, ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. జీఎస్టీ పేరుతో మధ్యతరగతి ప్రజల నడ్డివిరిచారన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోదీ, పరిశ్రమలను కుదేలు చేయించి, ఉన్న ఉద్యోగాలు తీయించారన్నారు. ధనవంతులకు రూ.లక్షల కోట్లు రుణాలు ఇస్తున్న ప్రభుత్వం పేద ప్రజలకు మాత్రం రుణాలు ఇచ్చేందుకు సవాలక్ష ఆంక్షలు విధిస్తోందన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలనే ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కూడా అవలంబిస్తోందన్నారు. మతోన్మాదానికి అనుకూలంగా రాజ్యాంగ సవరణలకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. జనవరి 25న రాజకీయ, ప్రజా సంఘాలతో బహుజన్ డెమోక్రటిక్ లెఫ్ట్ ఫ్రంట్ అవతరించనుందని తెలిపారు.

నివేదిక ప్రవేశపెట్టిన కాసాని ఐలయ్య

జిల్లా ప్రథమ మహాసభల్లో పార్టీ జిల్లా కార్యదర్శి కాసాని ఐలయ్య నివేదిక ప్రవేశపెట్టారు. పర్సా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరవీరులకు నివాళులర్పించారు. సంతాప తీర్మానాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఏజే రమేష్ ప్రవేశ పెట్టారు. మహాసభల్లో భాగంగా పట్టణంలోని జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ధూంధాం కార్యక్రమాలు, వీధి నాటికలను ప్రదర్శించారు. మహాసభలో కళాకారుల ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య, పోతినేని సుదర్శన్‌రావు, బి వెంకట్, మచ్చా వెంకటేశ్వర్లు, రాజారావు, సాయిబాబు, బండారు రవికుమార్, హైమావతి, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మర్లపాటి రేణుక, పుల్లయ్య, నబీ, అన్నవరపు కనకయ్య, బి వెంకటరెడ్డి, నర్సారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు భద్రాద్రి విద్యార్థుల ఎంపిక

భద్రాచలంఅర్బన్: యాదాద్రి జిల్లా కేంద్రం భువనగిరిలో ఈనెల 5వ తేదిన నిర్వహించనున్న మిస్టర్ తెలంగాణ బాడీ బిల్డింగ్ పోటీలకు భద్రాచలం సిటి స్టైల్ జిమ్ విద్యార్థులు ఎంపికైయ్యారు. బుధవారం జిమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా బాడి బిల్డింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ టి.వసంతరావు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. డిసెంబర్ 29, 30 తేదీలలో కొత్తగూడెంలో జరిగిన బాడీ బిల్డింగ్ ఎంపిక పోటీలలో భద్రాచలం పట్టణం పట్టణం అంబేడ్కర్ సెంటర్‌లో సిటి స్టైల్ జిమ్‌లోని బాడీ బిల్డింగ్ విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. జూనియర్స్ 55 కేజీల విభాగంలో శ్యామ్‌కుమార్, 60, 65, 80 కేజీల విభాగాలలో బాలరాజు, వెంకటరమణ, ఆనంద్, మాస్టర్స్ 65, 75, 85 కేజీల విభాగాలలో జి.రామకృష్ణ, ఎం.భద్రూనాయక్, ఎస్‌కె.అబ్దుల్ ఫరూక్ ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను సంఘం వైస్ ప్రెసిడెంట్ జివి రామిరెడ్డి, కోశాధికారి బోగాల వీరారెడ్డి , మామిడి శ్రీనివాస్, అబ్దుల్ మన్నన్ అభినందించారు.

న్యూస్‌బాక్స్

నిబంధనల ప్రకారం పనులు

అన్నపురెడ్డిపల్లి: నిబంధనల ప్రకారం మిషన్‌భగీరథ పనులు చేయాలని స్థానిక ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లిలో జరుగుతున్న మిషన్‌భగీరథ పనులను ఆయన పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా ఇళ్లను తొలగించారని కొంతమంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన కలెక్టర్‌తో ఫోన్ చేసి మాట్లాడారు. నిబంధనల ప్రకారం పనులు చేయాలని తెలిపారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు భీమ్ రెడ్డి, శ్రీనివాసురెడ్డి, కొత్త వెంకటేశ్వర్లు లాలూ, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10న వేలం పాట

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం శ్రీశ్రీశ్రీ చిలకలగండీ ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఈ నెల 10న దుకాణాల నిర్వహణకు బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ నల్లమోతు శేషయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. వచ్చే ఉగాది పండుగ, ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల పాటు ఆలయం వద్ద కొబ్బరి కాయలు అమ్ముకునే హక్కు, రంగులరాట్నం, లడ్డూ ప్రసాదం విక్రయాలు, కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కుల కోసం ఈ నెల 10వ తేది ఉదయం 10గంటల సమయంలో ఆలయం ఆవరణలో వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటల్లో ఆసక్తి ఉన్న వ్యాపారులు, దుకాణాలదారులు పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మోడల్ మరుగుదొడ్ల పరిశీలన

అశ్వారావుపేటరూరల్: ప్రభుత్వం స్వచ్ఛభారత్ ద్వారా లబ్ధిదారులకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణాలను బుధవారం ఎంపీడీఓ దీవి శ్రీలలిత పరిశీలించారు. మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో తేలిక పాటి ఇటుకలతో తొలిసారిగా నిర్మిస్తున్న మోడల్ మరుగుదొడ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించి వాటి నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తేలికపాటి ఇటుకల నిర్మాణాలతో లబ్ధిదారులపై అదనపు ఖర్చు భారం తగ్గుతుందని, అలాగే నిర్మాణాలు కూడా వేగవంతం అవుతాయన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకునే లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పొట్టా రాజులు, కారం ఎర్రయ్య, ఈఓఆర్డీ దేవరాజ్, ఈజీఎస్ ఏపీఓ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

దోమ తెరల పంపిణీ

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని గుమ్మడవల్లి పీహెచ్‌సీ పరిధిలోగల కొత్తూరు గ్రామంలో బుధవారం పీహెచ్‌సీ వైద్యులు మాలోతు హరీష్ చేతుల మీదుగా దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉచితంగా అందిస్తున్న దోమ తెరలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణారావు, సిబ్బంది ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మక్క సారాలమ్మ జాతర



దేవతల వద్ద పూజలు చేస్తున్న భక్తులు

చండ్రుగొండ: ఆదివాసీల ఆరాధ్యదైవం సమ్మక్క సారాలమ్మ జాతర మండలంలోని మద్దుకూరు గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. అమ్మవార్ల విగ్రహాలను సంప్రదాయంగా ఆదివాసి పూజారులు గద్దెలపై తొలిరోజు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున దేవతలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

అందని పౌష్టికాహారం

కార్యకర్త తీరుపై అగ్రహం ● అస్తవ్యస్తంగా అంగన్‌వాడీ నిర్వహణ



అంగన్‌వాడీ కేంద్రంలో తక్కువ సంఖ్యలో హాజరైన చిన్నారులు

అశ్వారావుపేటరూరల్:

మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం సక్రమంగా అందించడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. లబ్ధిదారుల పట్ల సదరు కార్యకర్త నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు బుధవారం కొంతమంది లబ్ధిదారులు విలేకరుల ఎదుట వాపోయారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించాల్సిన కోడి గుడ్లు, పౌష్టికాహారాన్ని అందించడంలో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గర్భిణులు, బాలింతలకు నెలకు 30 కోడిగుడ్లు అందించాల్సి ఉండగా కేవలం 6 లేదా7 గుడ్లు మాత్రమే ఇస్తున్నారని లబ్ధిదారులు వాపోతున్నారు. కేంద్రంలో చిన్నారుల హాజరు కూడా అంతంత మాత్రంగా ఉంటుందన్నారు. అదే విధంగా సిబ్బంది సకాంలో హాజరు కాకపోవడంతో కేంద్రం వద్ద గంటల కొద్ది పడిగాపులు పడాల్సి వస్తోందన్నారు. దీనిపై సీడీపీవో అన్నపూర్ణను 'సాక్షి'వివరణ కోరగా లబ్ధిదారులకు సక్రమంగానే పౌష్టికాహారాన్ని అందిస్తామని, సదరు కార్యకర్తపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపిస్తామన్నారు.

సక్రమంగా ఇవ్వడం లేదు



లబ్ధిదారులకు కోడి గుడ్లను సక్రమంగా ఇవ్వడం లేదు. నెలకు కేవలం 6 నుంచి 7 మాత్రమే ఇస్తున్నారు. నెలకు 30 కోడి గుడ్లు ఇవ్వాలిగా అని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు.

–నిమ్మగడ్డ నాగజ్యోతి

రెండు గంటలు నిలబడినా..



కేంద్రం వద్ద కోడి గుడ్లు అందించేందుకు రెండు గంటల పాటు నిలబడాల్సి వస్తోంది. బాలింతలని కూడా చూడడంలేదు. సమయానికి కేంద్రాన్ని తెరవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించాలి.

– నల్లపు సంధ్య

తిప్పనపల్లి అభివృద్ధికి నిధులు

ట్రైకార్‌చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు



వివరాలు వెల్లడిస్తున్న ట్రైకార్‌చైర్మన్ తాటి

చండ్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి గ్రామ సమగ్రాభివృద్ధికి ప్రత్యేకంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నిధులు మంజూరు చేస్తున్నట్లు ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు వెల్లడించారు. తను దత్తత తీసుకున్న తిప్పనపల్లి గ్రామాన్ని బుధవారం ట్రైకార్ చైర్మన్ తాటి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో ప్రజల సమక్షంలో ఆయన సమావేశం నిర్వహించారు. గ్రామంలోని మసీదు అభివృద్ధికి రూ.15 లక్షలు, ప్రార్థన మందిరానికి (ఈద్‌గాహ్) అభివృద్ధికి రూ.5 లక్షలు, అంగన్‌వాడీ కేంద్రాల నూతన భవనాల నిర్మాణాలకు రూ.10 లక్షలు, ఎస్సీ కాలనీలో రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, తిప్పనపల్లి తండాలో రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు, తిప్పనపల్లిలో రోడ్ల నిర్మాణాలకు రూ.35 లక్షలు, మహ్మద్‌నగర్‌లో రోడ్ల నిర్మాణాలకు రూ.10 లక్షలు, వెంకటాపురంలో రోడ్లు నిర్మాణాలకు రూ.10లు, మొత్తంగా రూ. 1 కోటి మంజూరు చేసినట్లు, అయితే ఇంకా అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తామని తాటి వివరించారు. సమావేశంలో తహసీల్దార్ కనకదుర్గ, ఎంపీడీఓ మహాలక్ష్మి, సర్పంచ్ దరావత్ పార్వతి, ఎంపీటీసీ సభ్యులు మహెబున్నీసాబేదం, టీఆర్‌ఎస్‌పార్టీ నాయకులు భోజ్యానాయక్, గాదే శివప్రసాద్, సన్నేపల్లి నాగేశ్వరరావు, ఎస్డీ సైదా, గాదే లింగయ్య, భూపతి శ్రీనివాసరావు, హనుమంతరావు, జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందిపై డీఎంహెచ్ఓ ఆగ్రహం

ములకలపల్లి: మంగపేట ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.దయానందస్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ప్రభుత్వ వైద్యశాలను ఆయన అకస్మికంగా తనిఖీ చేసిన ఆయన మాట్లాడుతూ.. వైద్యశాల రికార్డులో సిబ్బంది గ్రామాలకు వెళ్తున్నామని రాసి, వెళ్లడంలేదని అన్నారు. విధులు సక్రమంగా నిర్వహించని సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా మాధారం గ్రామంలో ఉప ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. కరెంట్ లేకపోవడం, బిల్డింగ్ చుట్టూ పెద్ద, పెద్ద గోతులు ఉండడంలో ఆయన ఆసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రిలో డెలివరీ అయిన మహిళకు కేసిఆర్ కిట్ అందజేశారు.



ఆగ్రహం వ్యక్తం చేస్తున్న దయానందస్వామి

దమ్మపేట ఎంపీడీఓగా సుభాషిణి



దమ్మపేట: మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా చిట్యాల సుభాషిణి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలం పట్టణానికి చెందిన చిట్యాల సుభాషిణి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2002లో నిర్వహించిన డీఎస్సీలో ఎంపికై ఉపాధ్యాయినిగా ఉద్యోగ జీవితం ప్రారంభించింది. ఉపాధ్యాయినిగా పనిచేస్తూనే గ్రూప్ 1ను ప్రిపేర్ అయ్యారు. 2016 గ్రూప్ 1 కి ఎంపికై, జనరల్ మహిళల్లో రాష్ట్రంలో 14వ స్థానం సాధించి ఎంపీడీఓగా ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధుల, మీడియా సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆమె ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఆర్‌సీహెచ్ నాగేశ్వరరావు నుంచి బాధ్యతలు తీసుకున్నారు.

వందశాతం పన్ను వసూలే లక్ష్యం

అశ్వారావుపేటరూరల్: పంచాయతీ పరిధిలో వందశాతం ఇటి, నీటి పన్నుల వసూలే లక్ష్యంగా పనిచేయాలని సర్పంచ్ పొట్టా రాజులు కోరారు. మండల పరిధిలోని ఆసుపాక పంచాయతీలో బుధవారం నిర్వహించిన పాలక వర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాదిలా ఈ ఏడాది కూడా సకాలంలో వంద శాతం పన్నుల వసూలును పూర్తి చేయాలని సిబ్బందిను కోరారు. అనంతరం పంచాయతీలో చేపట్టిన అభివృద్ధి, ఆదాయం, ఖర్చుల వివరాలను వివరించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు అంకత మల్లికార్జున్‌రావు, ఈఓఆర్డీ ఓంటేరు దేవరాజ్, కార్యదర్శి మహాదేవ గోపి, సిబ్బంది పాల్గొన్నారు.

12
మన అశ్వారావుపేట
సాక్షి భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | జనవరి | 4 | 2018

వెండితెర



తెలుగు
ఎంసీఏ: సాయిసుమన్ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30, 9.30. **2 కంట్రీస్:** బాలాజీ (దమ్మపేట) 11.30, 2.30, 6.30, 9.30, వెంకటదుర్గ (అశ్వారావుపేట) 11.15, 2.30, 6.30,9.30;

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

అశ్వారావుపేట: ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ అరెస్టును నిరసిస్తూ బుధవారం స్థానిక రింగ్ సెంట ర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు కోటేటి పకీరయ్య, మండల అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ.. మంద కృష్ణమాదిగ అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ మాదిగ లంతా తరలిరావాలని పిలుపునిచ్చారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చండ్రుగొండ: ఎమ్మార్పీఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో బుధ వారం చండ్రుగొండలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం సాగిస్తున్న మంద కృష్ణమాదిగను పోలీసులు అరెస్టు చేయడం పట్ల వారు నిరసన వ్యక్తం చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన మంద కృష్ణ మాదిగపై పెట్టిన కేసును ఎత్తివేయాలని, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని సంఘం జిల్లా అధికార ప్రతినిధి చావలమడుగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిప్యూటీ తహ సీల్దార్ నాగభవాని మెమోరాండం అందించారు. కార్యక్ర మంలో నాయకులు గద్దల విజయ్, శేషగిరిరావు, కే సుధాకర్, కె.రవి, కె.తిరుపతి, బాలకృష్ణ, పుల్లయ్య పాల్గొన్నారు.

సావిత్రి బాయికి ఘన నివాళి


నివాళులర్పిస్తున్న బీసీ, స్వేరోస్ నాయకులు


ఉపాధ్యాయినిలను సన్మానిస్తున్న దృశ్యం


నివాళులర్పిస్తున్న దృశ్యం

అశ్వారావుపేట: సావిత్రిబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకుని బుధవారం అశ్వారావుపేటలో బీసీ సంఘాల ఐక్య వేదిక, బీసీ సంక్షేమ సంఘం, స్వేరోస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. రింగ్ సెంట ర్‌లోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. జ్యోతీరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు వినా యకపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాద్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వేరోస్ బాధ్యులు సత్యప్రసాద్, రమేష్, బీసీ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షులు ఎస్‌కే పకీర్, అంకోలు వెంకటేశ్వరరావు, బీసీ సంక్షేమ సంఘ డివిజన్ అధ్య క్షులు లింగిశెట్టి వెంకటేశ్వరరావు, గౌరవ ఉపాధ్యక్షులు ఊడా లక్ష్మీనారాయణ, తాళం సూరి పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంగా ప్రకటించాలి

అశ్వారావుపేట: జనవరి 3ను జాతీయ మహిళా దినోత్స వంగా ప్రకటించాలని జాతీయ ఉపాధ్యాయుల ఫోరం సభ్యురాలు వనిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సావి త్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధ వారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో నివాళుర్పిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నక్షత్రమణి, యూటీఎఫ్ నాయకులు హతీరాం, హరినాద్‌బాబు, సునీత, సురేష్, ఉష, జమీలాబీ పాల్గొన్నారు.

బీఎస్పీ ఆధ్వర్యంలో..

ములకలపల్లి: బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ములకలపల్లి అంబేద్కర్ నగర్‌లో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో నియోజకవర్గ అధ్యక్షుడు గద్దల రవి, ఎమ్మార్పీ ఎస్ నాయకులు గంటా వెంకటేశ్వర్లు, శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయినిలకు సన్మానం

దమ్మపేట: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా స్థానిక కేంద్ర ప్రాథమిక పాఠశాల (సీపీఎస్)లో బుధ వారం ఉపాధ్యాయురాళ్లను సన్మానించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండలంలో పని చేస్తోన్న మహిళా ఉపాధ్యాయినిలు బూరుగు ఆరోగ్యం, భూలక్ష్మి, అడపా పద్మావతిలను సన్మానించారు. కార్యక్ర మంలో యూటీఎఫ్ సీనియర్ నాయకులు కల్యాణం నాగేశ్వరరావు, కొచ్చెర్ల శ్రీనివాస్, జిల్లా బాధ్యులు కేసీ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వి తిరుప తిరావు, రావెళ్ల రమేష్, కోశాధికారి జె రవికుమార్, బీ రవికుమార్, ప్రభాకర్, ఏవీ శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.భాస్కర్ పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ


చెక్కు అందజేస్తున్న దృశ్యం

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని ఆసుపాక గ్రామ పంచాయతీలో బుధవారం జెడ్పీటీసీ అంకత మల్లికార్జున్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరుగుదొడ్ల నిర్మాణాలను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్టా రాజులు, ఈఓఆర్డీ దేవరాజ్ ఉన్నారు.

రేపటి నుంచి వాలీబాల్ టోర్నీ


ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులు

దమ్మపేట: మండల పరిధిలోని రాచూరిపల్లిలో ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు రాచూరిపల్లి సీనియర్ క్రీడాకా రుల ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయిలో ఆదివాసీ వాలీబాల్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తాటి సూరిబాబు, ఎస్ చిరంజీవి, తెల్లం రామారావు బుధవారం తెలిపారు. 5వ తేదీన ఈ టోర్నీని ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ప్రారంభి స్తారని తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతిని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ పైడి వెంకటేశ్వరరావు, రెండో బహుమతిని కోండ్రు ప్రసాదరావు, మూడో బహుమతిని పట్వా రీగూడెం సర్పంచ్ కొర్సా సునీతాసాగర్ అందిస్తారని తెలిపారు. వలంటీర్ డ్రస్‌ను దివంగత తుమ్మల చెన్నా రావు జ్ఞాపకార్థం ఆయన సతీమతి వాణి అందిస్తున్నట్లు తెలిపారు. ఆహ్వాన కమిటీ టీమ్‌కు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు దుస్తులు బహూకరిస్తు న్నట్లు కమిటీ తెలిపారు. ఈ టోర్నీలో బెస్ట్ స్ట్రైకర్, బెస్ట్ లిఫ్టర్, సెట్టర్‌లతో పాటు, ఆల్ రౌండర్‌లకు సీనియర్ క్రీడాకారుడు, సొసైటీ డైరెక్టర్ కట్టం ఎర్రప్ప ఒక్కొక్కరికి రూ 1000 చొప్పున ప్రోత్సాహక బహుమతులను అంద జేస్తున్నారని తెలిపారు. ఎంట్రీలను 9553440284 నంబర్‌కు పంపాలని తెలిపారు.

సంక్షిప్తం

5న ట్రైకార్ లబ్ధిదారుల ఎంపిక

ములకలపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఈ నెల 5న ట్రైకార్ లబ్ధిదారులను ఎంపిక చేస్తామని స్థానిక ఎంపీడీఓ ధన్‌సింగ్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలానికి 91 యూనిట్లుకు గాను రాయితీ రూ.1.35 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, మీ సేవా పహాణీలు తీసుకురావాలన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్

అన్నపురెడ్డిపల్లి: మండలంలో తహసీల్దార్‌గా బుధవారం కనక దుర్గా బాధ్యలు చేపట్టారు. దీంతో మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తహసీల్దార్ కన గదుర్గను అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డీటీ నాగేశ్వ రావు, ఆర్ఐ హరిప్రసాద్, వీరస్వామి, నాయకులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిక

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకుడు మైలవ రపు మల్లికార్జున్‌రావు బుధవారం జెడ్పీటీసీ సభ్యులు అంకత మల్లి కార్జున్‌రావు సమక్షంలో టీఆర్ఎస్ పార్టీ చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ పొట్టా రాజులు, టీఆర్ఎస్ నాయకులు బిర్రం వెంకటేశ్వ రరావు, ఉప్పల మురళి, విద్యార్థి సంఘం నాయకుడు మోహన్ రావు తదితరులు ఉన్నారు.

ఆదివాసీ సంఘాల జేఏసీ ఎన్నిక

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండల కేంద్రంలో అన్ని ఆది వాసీ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటయిన జేఏసీకి అధ్యక్షుడుగా పొట్టా జోగారావు, చైర్మన్‌గా పద్దం శ్రీను ఎన్నిక య్యారు. కార్యక్రమంలో పద్దం జోగారావు, తాటి ప్రసాద్, కుర్సం రమేష్, కోల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వేగవంతం చేయండి

చండ్రుగొండ: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవం తంచేయాలని స్పెషల్ ఆఫీసర్ బాలశౌరి కోరారు. చండ్రుగొం డలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛభారత్ ప థకం ద్వార మండలంలో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలు వాటి పురోగతిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మహాలక్ష్మి, ఈఓఆర్డీ రమాకాంత్, ఏపీఓ ఉదయశ్రీ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట: మున్నూరు కాపు సంఘం మండల కమిటీ క్యాలెం డర్‌ను సీఐ ఎం అబ్బయ్య బుధవారం ఆవిష్కరించారు. జంగారెడ్డి గూడెం రోడ్ లోని సాయిరంగా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన సీఐ అబ్బయ్య కుల సంఘాలు సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. సమాజ అభి వృద్ధిలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ మండల అధ్యక్ష, కార్యద ర్శులు యూఎస్ ప్రకాశరావు, రవి, సభ్యులు పాల్గొన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

దమ్మపేట: మేకను దొంగిలించారని ఓ బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై జలకం ప్రవీణ్ తెలి పిన వివరాలు.. మండల పరిధిలోని ఆకినేపల్లి శివారు కొత్తూరు కాలనీకి చెందిన కోర్సా రాంబాబు డిసెంబర్ 25న తనకున్న 10 మేకలను అచ్యుతాపురం అడవులకు మేతకు తోలుకెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఒక మేక తప్పిపోయింది. అను మానం వ్యక్తం చేస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.



భద్రాచలంఅర్బన్: పట్టణంలోని సీతారామ్‌నగర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంకు ఖమ్మం జిల్లా అని రాసి ఉంది. భద్రాద్రి కొత్తగూడెం నూతన జిల్లా ఏర్పాడి సంవత్సరం దాటినా ఉపాధ్యాయులు దీనిని గమనించకపోవడంతో అలాగే ఉంది. ఇప్పటికైన జిల్లా పేరు మార్చాల్సి అవసరం ఉంది.

పంపిన వారు: సింగంశెట్టి శ్రీనివాస చక్రవర్తి, సీతారామ్‌నగర్ కాలనీ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99080 81167

సమస్యల నిలయం..!

✦ కానరాని వీధిలైట్లు ✦ పేరుకుపోయిన పారిశుద్ధ్యం ✦ అవస్థల్లో యముజాల నగర్ కాలనీ వాసులు

భద్రాచలంఅర్బన్:

పట్టణంలోని యముజాల నగర్ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. కాలనీ ఏర్పడి ఏళ్ల గడుస్తున్నా కాలనీలో చాలా భాగం సరైన రోడ్లు, డ్రైయినేజీలు లేవు. మురుగునీరు బయటకు పోవడానికి సరైన మార్గం లేక నీరంత రోడ్లపై నిలచి దుర్వాసన, దోమలు, పందులతో ఆప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు మురుగు నీరు అడ్డంకిగా మారింది. కాలనీ చివర ఇళ్ల చుట్టూ మురుగు చేరి చెరువును తలపిస్తోంది. చెత్తచెదారంతో అక్కడి పరిసరాలు అపరిశుభ్రంగా మారి రోగాలకు కేరాఫ్‌గా తయారైయింది. దీని వలన ఎదురుగా ఉన్న పాఠశాల విద్యార్థులు వ్యాధుల భారిన పడుతున్నారు. కాలనీలో వీధి లైట్లు లేకపోవడంతో రాత్రి పూట బయటకు వెళ్లేందుకు భయపడుతున్నారు. సీసీ రోడ్లు నిర్మించకపోవడంతో గుంతలుగా మారిన మట్టి రోడ్లపై నడవలేక పాదాచారులు, రాకపోకలు సాగించలేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామ సర్పంచ్, ఆయా శాఖల అధికారులు స్పందించి కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, సీసీ రోడ్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



మురుగు నీటి మడుగు, (ఇన్ సెట్) సీసీరోడ్డు లేని వీధి

దోమల బెడద ఎక్కువగా ఉంది..



కాలనీలో దోమల బెడద ఎక్కువగా ఉంది. మా ఇంటి ముందు మురుగు నీటిలో పందులు, దోమలు చేరి దుర్వాసన వస్తోంది. దోమల భారిన పడి ఇంట్లో పిల్లలకు జ్వరాలు వస్తున్నాయి. మడుగును పూడ్చి వేయాలి. రాత్రి పూట పందులు చేరి రోగాలకు కారణమవుతున్నాయి. అధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కరించాలి.

– సావంల అప్పారావు

వీధిలైట్లు ఏర్పాటు చేయాలి..



వీధి లైట్లు లేకపోవడంతో రాత్రిపూట పనిపై బయటకు వెళ్లాలంటే మహిళలు, పిల్లలు భయపడుతున్నాం. కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. అధికారులు స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేయాలి. కుక్కలు లేకుండా చర్యలు తీసుకోవాలి.

– జెట్టి చరణ్‌రాజ్

కాల్వలు ఏర్పాటు చేయాలి..



కాలనీలో మురుగు నీటి కాలువలు లేకపోవడంతో ఇంట్లో వాడిన నీరు బయటకు వెళ్లి రోడ్డుపై నిలిచి బురదగా మారుతోంది. దీంతో వ్యాధులు వస్తున్నాయి. అధికారులు సైడు కాలువలు నిర్మించాలి. అలాగే చాలా కాలంగా కాలనీలో తాగునీటి సమస్య ఉంది. సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.

– బొక్క కృష్ణార్జునరావు

న్యూస్‌బాక్స్

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు ప్రారంభం



దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు

చర్ల: ఎమ్మార్పీఎస్ నేత మందా కృష్ణ చేపట్టిన దీక్షకు మద్దతుగా బుధవారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభిచారు. తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో చేపట్టిన ఈ దీక్షలను ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు అలవాల సతీష్‌కుమార్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ విషయంలో దాటివేత దోరణిని ప్రదర్శిస్తోందని ఆరోపించారు. పార్లమెంట్ సమావేశంలోనే బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. దళితులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యాక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు. దీక్షలకు టీడీపీ, సీపీఐ, ఆదివాసీ జేఏసీ నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయా పార్టీల నాయకులు బందా కృష్ణ, రేగళ్ల సుధాకర్, మాదిరెడ్డి స్వ్యానారాయణ, కుంజా శ్రీను, ఇర్పా రాజు తదితరులు సంఘీబావం తెలిపిన వారిలో ఉన్నారు.

రామాలయంలో అన్నదానానికి లక్షరూపాయలు వితరణ

భద్రాచలం: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీకి చెందిన వీఎస్ఎన్ శాస్త్రి, సుబ్బలక్ష్మి దంపతులు లక్ష రూపాయలు వితరణగా అందజేశారు. బుధవారం ఆలయాన్ని దర్శించుకున్న వారు ఈ మేరకు వితరణకు సంబంధించిన నగదును కౌంటర్‌లో చెల్లించి పత్రం తీసుకున్నారు.

ఆరుగురు అభ్యర్థులు..10 నామినేషన్లు..

- నామినేషన్ల పరిశీలన పూర్తి
- సున్నం చిలకమ్మ నామినేషన్ తిరస్కరణ



నామినేషన్లు పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

భద్రాచలంటౌన్: పట్టణంలోని ఎంపీటీసీ 7వ సెగ్మెంట్ ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. వివిధ పార్టీల నుంచి 10 నామినేషన్లు రాగా 6గురు అభ్యర్థులు నిలిచారు. సీపీఎం తరపున కుంజా విజయ, సున్నం చిలకమ్మ ఇద్దరు 03నామినేషన్లు వేయగా, తెదేపా తరపున తాటి సావిత్రి 02, టీఆర్ఎస్ నుంచి ముగ్గురు అభ్యర్థులు ఇస్లావత్ స్వరూప 02, బాణోత్ దుర్గ 02, అంబటిక్రత సామ్రాజ్యం 01 నామినేషన్లు వేశారు. అదేవిధంగా బీజేపీ తరపున సున్నం భూలక్ష్మీ 1 నామినేషన్ వేశారు. కాగా బుధవారం నామినేషన్లను రిటర్నింగ్ అధికారి డీటీడీఓ సీహెచ్ రామ్మూర్తి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికార్లు పీవీ రామకష్ణ, ఎంపీడీఓ రమాదేవీలు పరిశీలించారు. సీపీఎం అభ్యర్థి సున్నం చిలకమ్మ నామినేష పత్రంలో తప్పులు దొర్లడంతో తిరస్కరించారు. దీంతో 6 గురు అభ్యర్థులు 10 నామినేషన్లు మిగిలాయి. నామినేషన్ ఉపసంహరణకు ఈనెల 6 వరకు గడువు ఉంది. దీంతో ప్రధాన పార్టీల నుంచి నలుగురు అభ్యర్థులు మాత్రమే బరిలో నిలువనున్నారు. 7వ సెగ్మెంట్‌లో అశోక్‌నగర్, కొత్తకాలనీ, భూపతిరావు కాలనీ, ఇండస్ట్రియల్ ఏరియా, కొర్రాజుల గుట్ట, ఏఎంసీ కాలనీలు ఉన్నాయి. ఓటర్లు 3302 మంది ఉన్నారు. ఈనెల 11న నిర్వహించనున్న ఎన్నికకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మొత్తం 04 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి 02 పోలింగ్ కేంద్రాలు ఎంపీడీఓ కార్యాలయంలో, మరో 02 గిరిజన బీఈడీ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

దోమతెరలు పంపిణీ

పర్ణశాల: మండలంలోని నర్సాపురం పీహెచ్‌సీ పరిధిలోని నందులచెలక గ్రామంలో నడికూడి గ్రామ సర్పంచ్ సోడి రాముడు దోమతెరలు పంపిణీ చేశారు. గ్రామంలో 220 మందికి వీటిని పంపిణీ చేసి మాట్లాడారు. దోమతెరల వాడుకంతో మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి విష జ్వరాల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గంగాధర్, బాబురావు, శంకరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



దోమతెరలు అందజేస్తున్న సర్పంచ్

వెండితెర



ఎంసీఏ
ఏషియన్ ఉదయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
హలో
విజయభాస్కర్
11.00, 2.00, 6.00, 9.00.
2 కంట్రీస్
గోపాలకృష్ణ
11.00, 2.00, 6.00, 9.00.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



తనిఖీ బృందం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని శాంతిన గర్ కాలనీలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జాతీయ ఆరోగ్య మిషన్ అధికారుల బృందం తనిఖీ చేసింది. కాయకల్ప అవార్డు నేపథ్యంలో నలుగురు అధికారులు ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆహారం, తాగునీరు, మంచాలు, ల్యాబ్ పరీక్షలు, పారుశుద్ధ్యం, వైద్యసిబ్బంది తీరు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అవార్డు కింద మొదటి స్థానంలో ఉన్న ఆసుపత్రికి రూ.25లక్షలు, తరువాత స్థానంలో రూ.10 లక్షలు ప్రభుత్వం అందిస్తుందని బృందం సభ్యులు తెలిపారు. కొన్ని రోజులుగా వివిధ ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహిస్తున్న బృందం అధికారులు చివరిగా భద్రాచలం వచ్చినట్లు తెలిపారు.

సమస్య పరిష్కరించాలని సుప్రీం కోర్టుకు ఫిర్యాదు



ఆవిష్కరిస్తున్న నేతలు

పర్ణశాల: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని హైకోర్టులో ఉన్న కేసును త్వరగా పరిష్కరించాలని కోరుతూ బుధవారం మండల ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అచ్యుతాపురం వాసులు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి 50 పోస్టు కార్డుల ద్వారా తమ గోడును రాసి పంపామన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ జిల్లా కార్యదర్శి సోయం కామరాజు మాట్లాడుతూ..సమస్య పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతూ ఉద్యమాలు చేస్తుంటే భద్రాచలంలో జరుగుతున్న ఎంపీటీసీ ఎన్నికల్లో లంబాడాలను పోటీలో నిలబెడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కుర్సం రవి, గుట్టపల్లి ప్రసాద్, సోయం గణేష్, నర్సింహారావు, వీరస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం .. కమనీయం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పర్ణశాల: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో ప్రతి నెల పునర్వసు నక్షత్రం సందర్భాంగా నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి మూర్తులకు అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పల్లకిపై మేళతాళాలతో గర్భగుడి నుండి ఊరేగింపుగా తీసుకొచ్చారు. స్వామి, అమ్మవార్లకు కంకణ, యోత్ర ధారణలు గావించారు. అనంతరం వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు అత్యంత వైభవంగా రామయ్యకు కల్యాణం జరిపించారు. వేడుకలో పాల్గొన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌చార్జ్ సాయిబాబా, సిబ్బంది రాము, రమేష్‌బాబు, శివ పాల్గొన్నారు.

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ రమాదేవి, సిబ్బంది

పర్ణశాల: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఎంపీడీఓ రమాదేవి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఏజన్సీలోని విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు శక్తివంచన లేకుండా కృషి చేయాలని, ప్రతి పాఠశాలలో శానిటేషన్‌ను ఏర్పాటు చేసి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీపుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో రేగుబల్లి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం చంద్రకళ, ఏటీఏ రాష్ట్ర నాయకులు కారం గాంధీ, కొమరం నాగయ్య, బట్టా నాగేశ్వరరావు, అప్క శంకర్, సత్యానారాయణ, బక్కయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ..

మండలంలోని కె.రేగుబల్లి బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో బుధవారం టీపీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రాజు అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పూర్వపు ప్రాథమిక పాఠశాలను నెలకొల్పి ప్రభుత్వ పాఠశాలలనే గురు కులాలుగా మార్చాలన్నారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బి. కాంతారావు, రవి, ఆదినారాయణ, మంజుల, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



భద్రాచలం తాతాగుడి సెంటర్‌లో వేడుకలు

భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, వివిధ రంగాలలో సేవలు అందించిన సావిత్రిబాయి పూలే 187వ జయంతి బుధవారం నియోజకవర్గ మండలాల్లో ఘనంగా నిర్వహించారు. మూదిరాజు, బీసీ సంఘాలు, టీఆర్ఎస్ పార్టీ అనుబంధ జాగృతి ఆధ్వర్యంలో ఆయా మండలాల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్‌కట్ చేశారు. సమాజానికి ఆమె అందించిన సేవలను కొనియాడారు. నేటి మహిళలు అమెను ఆదర్శంగా తీసుకుని సమాజసేవలో భాగస్వాములు కావాలన్నారు. – భద్రాచలంఅర్బన్/ చర్ల



చర్లలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీడీఓ,



పంచాయతీ కార్యాలయంలో ..



భద్రాచలం: జాగృతి ఆధ్వర్యంలో వేడుకలు

Zone Guide

5 నుంచి పింఛనర్లకు బయోమెట్రిక్ నమోదు

భద్రాచలంటౌన్: ఉద్యోగ విరమ పొందిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో స్థానిక పెన్షనర్ల భవనంలోని మీ సేవాలో బయోమెట్రిక్ విధానం ద్వారా లైవ్ సరిఫికెట్లు అందజేయనున్నట్లు ఈసంఘం అధ్యక్షుడు ఎన్.జీవరత్నం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పింఛనర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

6న ముగ్గుల పోటీలు

చర్ల: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని చర్ల శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈనెల 6వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు ఆశాఖ మండలాధ్యక్షుడు పటేల్ వెంకటేశ్వరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఏళ్లు నిండిన మహిళలు ఈ పోటీలకు అర్హులని, విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనే మహిళలు శాఖా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవం

భద్రాచలంఅర్బన్: పట్టణ సీతారామ్ నగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం స్వామి వారు ముత్యాల పందిరిలో గజేంద్ర మోక్షం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంకాల పూజ అనంతరం 'తీరువీధి సేవ' నిర్వహించారు. వేంకటేశ్వర సాయి సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈవేడుకలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు నారాయణాచారి, భక్తులు పాల్గొన్నారు.

సమస్యలపై సత్వరమే స్పందిస్తా..

భద్రాచలం: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన యూనియన్ క్యాలెండర్‌ను గిరిజన సంక్షేమ సహాయకులు సీహెచ్ రామ్మూర్తి ఆవిష్కరించారు. బుధవారం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గిరిజన సంక్షేమ విద్యాశాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాల్లో ఉపాధ్యాయల పాత్ర ఎంతో ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల విజయవంతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. సంఘం ద్వారా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంతో పాటు విద్యార్థుల అభ్యున్నతికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లుగా పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిసింగ్ రాథోడ్ అన్నారు. జిల్లా కార్యదర్శి రవి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, ఉమన్ అలీ, పూనెం నర్సయ్య, మోహన్‌బాబు, దశంబాబు, బీ నాగులు, హీరాలాల్, రమణ పాల్గొన్నారు.

ప్రతిఘటన తప్పదు

భద్రాచలంటౌన్: మాదిగల న్యాయమైన డిమాండ్‌కు ప్రభుత్వం స్పందించకుంటే ప్రతిఘటన తప్పదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు అలవాల రాజా అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఆయన సందర్శించి, మాట్లాడారు. రవి, శివకుమార్, మనోహర్, రాజారావు, నరసింహారావు, దుర్గాప్రసాద్, జయమ్మ, ప్రసాద్, రమణ, ఎల్లమ్మ, సలోమి, లక్ష్మి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి ఇంజనీర్ల ప్రతిభ

అభినందించిన అధికారులు



జనరేటర్‌తో ఏరియా ఇంజనీర్లు, అధికారులు

మణుగూరుటౌన్: మణుగూరు సింగరేణి ఏరియాలో స్క్రాప్ అయిన ఇంజిన్ విడిభాగాలతో జనరేటర్‌ను తయారు చేసి ఏరియా ఇంజనీర్లు శ్రీనివాసన్, కిషోర్ కుమార్, వర్క్ షాపు ఇంజినీర్ నటరాజ ప్రసాద్ ప్రతిభ చూపారు. పీకే -1 ఇంక్‌లైన్ నుంచి తీసుకొచ్చిన పాత జనరేటర్ టి-743, ఎస్‌టి-855, బి సి-380 ఇంజిన్ల నుంచి విడిభాగాలను సేకరించి హెచ్‌పీ ఇంజిన్‌ను అమర్చి జనరేటర్‌ను తయారు చేశారు. ఈ జనరేటర్ ద్వారా అండర్ గ్రౌండ్‌మైన్ విద్యుత్ అవసరాలను తీర్చ వచ్చన్నారు. 125 హెచ్‌పీ మోటర్‌ను, వెంటిలేషన్ ఫ్యాన్‌ను ఇతర అవసరాలకు దీనిని ద్వారా వాడుకోవచ్చన్నారు. ఈ జనరేటర్ ద్వారా మణుగూరు సింగరేణి సంస్థకు సంవత్సరానికి రూ.40 లక్షల విద్యుత్ ఆదా అవుతుందన్నారు. వీరి ప్రతిభను 50వ రక్షణ వారోత్సవాలలో భాగంగా ఏరియా జీఎం సీహెచ్ నర్సింహారావు, తనిఖీ బృందం అధికారి, సేఫ్టీ జీఎం శ్యాంసుందర్, ఇతర అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. జనరేటర్ తయారీలోని కార్మికులు బి.పురుషోత్తం, పాపయ్య, ఎస్కే యాకూబ్ పాషా, రాంచందర్, భద్రయ్య, నాగేశ్వర్‌రావు, టి.శివవెంకట్‌రావు, పీవి శివరామరాజు, శ్యాం ప్రసాద్, వి.రామకృష్ణ, ఎంవీ శ్రీనివాస్‌లను అధికారులు అభినందించారు.



మొండికుంటలో ప్రమాదకరంగా కల్వర్ట్

అశ్వాపురం: మొండికుంటలో మణుగూరు-కొత్తగూడెం ప్రధాన రహదారిపై కల్వర్ట్ రెండు పక్కలా గోడలు కూలిపోయి ప్రమాదకర స్థితిలో ఉంది. ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై కల్వర్ట్ వద్దకు రాగానే వాహనదారులు ఆదమరిస్తే అంతే సంగతులు.. ప్రమాదం సంభవించే అవకాశం ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి కల్వర్ట్‌కు గోడలు నిర్మించాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9492959511

న్యూస్‌బాక్స్

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ



రవికుమార్

మణుగూరురూరల్: మణుగూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.రవికుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఇక్కడ పనిచేసిన ఎంపీడీఓ డి.పురుషోత్తం బదిలీ కావడంతో ఆఫీస్ సూపరింటెండెంట్ అన్నపూర్ణకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈపోస్టు ఖాళీగా ఉండటంతో 2011గ్రూప్-1బ్యాచ్‌లో ఎంపికైన రవికుమార్‌ను ఎంపిక చేయడంతో.. ఆయనకు మణుగూరు మండల ఎంపీడీఓగా బాధ్యతలు అప్పగించారు. ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మణుగూరురూరల్: తెలంగాణ స్టేట్ కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ యూనియన్ చేపట్టిన ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ మణుగూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భూక్యా రవికుమార్, ఎం.భద్రు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్మదీక్ష పోస్టర్‌ను ఎంఈఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈనెల 7న గజ్వేల్ మెదక్ జిల్లాలో తలపెట్టిన ఆయుత ధర్మదీక్షకు సీపీఎస్ ఉద్యోగులు పెద్దసంఖ్యలో హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బాలరాజు, పాండురాజు, రాంసింగ్, లోకేష్, వెంకటేశ్వర్లు, అంబాజీరావు, విజయకుమారి, శ్రీదేవి, రాధ, శేఖర్, రాజేశ్వరరావు, రవింద్ర, బాబులాల్, ఉపేంద్ర పాల్గొన్నారు.

ప్రతిఇంట్లో మరుగుదొడ్డి ఉండాలి



వెంకట్రావ్‌పేటలో మరుగుదొడ్ల నిర్మాణాలు పరిశీలిస్తున్న ఎంపీడీఓ

పినపాక: గ్రామంలో ప్రతిఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని, స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా నిధులు విడుదల అవుతాయని పినపాక ఎంపీడీఓ గడ్డం రమేష్ తెలిపారు. బుధవారం ఆయన వెంకట్రావ్‌పేట గ్రామంలో స్వచ్ఛభారతత్ పథకంలో భాగంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లను పరిశీలించారు. అదేవిధంగా నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులతో మాట్లాడి వారికి అవగాహన కల్పించారు. ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణాలకు అవసరమయ్యే నిధులు ముందుగానే విడుదల చేస్తుందని, నిర్మాణాలకు కావాల్సిన పరికరాలు, సామగ్రి కూడా లబ్ధిదారులకు వెంటనే అందిస్తామని ఎంపీడీఓ చెప్పారు.

కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ గురుబ్రహ్మం, ఏపీఓ కృష్ణ కుమారి, పంచాయతీ సెక్రటరీ సునీత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ చందూనాయక్

బూర్గంపాడు: సారపాక మేజర్ గ్రామపంచాయతీలో అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామని స్థానిక సర్పంచ్ ధరావత్ చందూనాయక్ అన్నారు. సారపాకలోని విజయ్‌నగర్ కాలనీలో రూ.6లక్షల జీపీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ... గ్రామపంచాయతీలోని 20 వార్డులలో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చేందుకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామన్నారు.

గిరిజన పాఠశాల తనిఖీ



మాట్లాడుతున్న కమిటీ చైర్మన్ భద్రు

అశ్వాపురం: గొందిగూడెం ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను ఐటీడీఏ భద్రాచలం అకడమిక్ మానిటరింగ్ కమిటీ బృందం బుధవారం తనిఖీ చేసింది. కమిటీ బృందం పాఠశాల రికార్డులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాల తరగతి గదులు, హాస్టల్ వసతి, విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రగతి, పనితీరుపై ఉపాధ్యాయులకు, సబ్జెక్ట్‌ల వారీగా ఉపాధ్యాయులకు కమిటీ సభ్యులు గ్రేడ్‌లను కేటాయించారు. అనంతరం వారు ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై విద్యా విదానంలో తగు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ భద్రు, సభ్యులు భీమ, రమేష్, కాంతారావు, వాల్యా, పాఠశాల హెచ్‌ఎం ఎల్.రామారావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

టేకులచెరువులో గ్రామసభ



మాట్లాడుతున్న సర్పంచ్ వినోద

బూర్గంపాడు: టేకులచెరువు గ్రామంలో బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పాండవుల వినోద అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో గ్రామపంచాయతీ ఆదాయ, వ్యయాలను వివరించారు. అదేవిధంగా పంచాయతీ పరిధిలోని ఆసరా పింఛన్ల పంపిణీ, మంజూరుపై చర్చించారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై గ్రామసభలో చర్చించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి తాజుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శి తులసీరామ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ఎదుట దీక్ష



దీక్షలో సమ్మక్కతో జిల్లా మహిళా సంఘం సభ్యులు, స్థానికులు

ఆళ్లపల్లి: ఏడు సంవత్సరాలు ప్రేమించి... తాళి కట్టడానికి నిరాకరించాడని బాధితురాలు బుధవారం ప్రియుడి ఇంటి ఎదుట నిరాహార దీక్ష చేపట్టింది. వివరాలు... మైలారం గ్రామంలో అర్రెం.రాజబాబు అదే గ్రామానికి చెందిన గొగ్గెల సమ్మక్క ఏడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారు. ఇప్పుడు పెద్దలు ఒప్పుకోవడం లేదని పెళ్లికి నిరాకరిస్తున్నాడు. ఈ విషయమై గత పది రోజులుగా పెద్దమనుషుల సమక్షంలో ఇరుపక్షాల కుటుంబీకుల్లో పంచాయతీ నడుస్తోంది. ఎటూ తేలకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో రాజబాబు అతని కుటుంబ సభ్యులపై సమ్మక్క ఫిర్యాదు చేసి వారి ఇంటి ఎదుట దీక్షకు కూర్చుంది. బాధితురాలు సమ్మక్కకు భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఈసం రమాదేవి, కొత్తగూడెం పట్టణ అద్యక్షురాలు మేదిని లక్ష్మి, స్థానిక అఖిలపక్ష మండల నాయకులు మద్దతు తెలిపారు.



MCA మిడిల్‌క్లాస్ అబ్బాయి: సీతారామ చిత్ర మందిర్, (బండారుగూడెం)
2 కంట్రీస్ : సత్య భాస్కర పిక్చర్ ప్యాలెస్, హలో: శివం(సారపాక) బూర్గంపాడు,

ప్రభుత్వంపై నమ్మకం లేదు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

పినపాక: టీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదని, నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందటం లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఆయన దుగినేపల్లి కాంగ్రెస్ ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు కాలబెట్టిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం జానంపేటలో విలేకరులతో మాట్లాడారు. రూ.లక్షల కోట్ల అభివృద్ధి పేరుతో ప్రచారం చేసుకుంటున్న ప్రభుత్వం ఆ ఫలాలు నిరుపేదలకు అందించడంలో పూర్తిగా విఫలమయిదన్నారు. ప్రభుత్వ విధనాలు నచ్చకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. టీఆర్ఎస్ కార్యకర్తలు... కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫ్లెక్సీలను కాల్చి.. రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే తగిన బుద్ది చెప్పాల్సి వస్తుందన్నారు. దీనిపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని, బాధ్యులను గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణను చూసి తట్టుకోలేకనే ఇలాంటి చర్యలకు పాల్పతున్నారని అన్నారు. కాంగ్రెస్ మండల నాయకులు పొనుగోటి భద్రయ్య, రవివర్మ, కంది సుబ్బారెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆటా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆటా నాయకులు

పినపాక: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. బుధవారం మండల పరిధిలోని జానంపేటలో అసోసియేషన్ మండల అధ్యక్షుడు ముడిగె సమ్మయ్యదొర నూతన సంవత్సర క్యాలెండర్‌ను విష్కరించారు. ఆటా నాయకులు బి.పరమేశ్వరరావు, పి.బాబూరావు, ఎం.రాంగోపాల్, కె.రాజేశ్వరరావు, వై.కృష్ణ, సునీల్, సత్యనారాయణ, బక్కయ్య, నాగమణి, కన్నయ్య, నరేష్, కాంతారావు, వెంకటేశ్వర్లు రామనాథం తదితరులు పాల్గొన్నారు.

ఏటీఏ ఆధ్వర్యంలో..



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రమణ, ఏటీఏ నాయకులు

అశ్వాపురం: ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్(ఏటీఏ) ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను బుధవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ జీవీ.రమణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏటీఏ జిల్లా గౌరవ అధ్యక్షుడు పూనెం వెంకటేశ్వర్లు, మండల గౌరవ అధ్యక్షుడు సున్నం రమేష్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిమ్మా వెంకటేశ్వర్లు, కొండయ్య, కోశాధికారి ఇర్పా వెంకటేశ్వర్లు, ఏటీఏ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అగ్ని బాధిత కుటుంబానికి వితరణ

మణుగూరుటౌన్: కరకగూడెం భట్టుపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఉప్పల రామారావు ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. బుధవారం మణుగూరు దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్, శ్రీ శివకామేశ్వరి గ్రూప్స్ వారి ధ్వర్యంలో బాధిత కుటుంబానికి దుస్తులు, వంటసామగ్రి, దుప్పట్లు, నగదును వితరణగా భట్టుపల్లి గ్రామంలో అందజేశారు.

వివాహిత అదృశ్యంపై కేసు నమోదు

కరకగూడెం: సొప్పాల గ్రామానికి చెందిన సల్లూరి రాంబాబు భార్య సల్లూరి నాగమణి రెండు రోజుల నుంచి కనిపించకపోవడంతో బుధవారం కరకగూడెం పోలీస్ స్టేషన్ ఎస్సై రాజ్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఆటో దగ్ధం

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం తెల్లవారు జామురు షార్ట్‌సర్క్యూట్‌తో ఆటో దగ్ధమైంది. మణుగూరు పోలీసులు తెలిపిన వివరాలు.. విఠల్‌రావునగర్‌కు చెందిన మాడుగుల వెంకట్రావ్ తన ఆటోను మంగళవారం రాత్రి షెడ్‌లో ఆటోను నిలిపి ఉంచాడు. తెల్లవారు జామున షార్ట్‌సర్క్యూట్‌తో ఆటో పూర్తిగా కాలి పోయింది. వెంకట్రావ్ భార్య మాధవి ఫిర్యాదు మేరకు మణుగూరు ఏఎస్ఐ గంటా రాంబాబు కేసు నయోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు గ్రామసభ

బూర్గంపాడు: మోరంపల్లిబంజర గ్రామపంచాయతీలో పరిపాలన, ఆదాయ, వ్యయాలు వివరణపై గురువారం గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ తెలిపారు. బుధవారం ఓ ప్రకటనలో గ్రామప్రజలు, అధికారులు ఈ గ్రామసభకు హాజరుకావాలని కోరారు.

నేడు ప్రభుత్వ కళాశాల వార్షికోత్సవం

బూర్గంపాడు: మండలకేంద్రం బూర్గంపాడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం కళాశాల వార్షికోత్సవం, సైన్స్‌ఫేర్‌ను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సయ్యద్ జహీర్ అహ్మద్ తెలిపారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పద్మశ్రీ వనజీవి రామయ్య హాజరవుతారని, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

ఉపాధ్యాయులు సక్రమంగా విధులు నిర్వర్తించాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న జహీరుద్దీన్

అశ్వాపురం: గిరిజన ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరుకాకపోతే కఠిన చర్యలు తప్పవని ఐటీడీఏ ఏటీడీఓ జహీరుద్దీన్ హెచ్చరించారు. మామిళ్లవాయి, కోరెంవారిగుంపు, బీఎస్ గుంపు గొందిగూడెం గిరిజన ప్రాథమిక పాఠశాలలను బుధవారం ఏటీడీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. మామిళ్లవాయి, బీఎస్ గుంపు గొందిగూడెం పాఠశాలలో అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయుల ఒకరోజు వేతనం కోత విధించాలని హెచ్ఎంలకు సూచించి క్రమశిక్షణ చర్యలకు.. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రామ్మూర్తికి సిఫార్స్ చేశారు.

స్వాతంత్య్ర సమరయోధుడి మృతికి సీపీఐ సంతాపం

మణుగూరుటౌన్: శ్రీ కృష్ణాపురం గ్రామానికి చెందిన స్వాతంత్య్ర సమరయోధుడు. సీపీఐ సీనియర్ కార్యకర్త ఎలందాసు నరసింహ(99) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. నరసింహ మృత దేహాన్ని బుధవారం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య మృతదేహాన్ని శ్రీకృష్ణాపురంలో సందర్శించి పార్టీ జెండా కప్పి పుష్పగుచ్ఛాలతో నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీకి ఎనలేని సేవలు చేసిన కార్యకర్త అని, ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ పుల్లారెడ్డి, జిల్లా సమితి సభ్యులు బీరం సుధాకర్ రెడ్డి, అక్కి నర్సింహారావు, ఎస్‌కె సర్వర్, దుర్వ్యాల సుధాకర్, దశరథం, ఎం.వీరయ్య, హేమరాజు, అక్కి నర్సయ్య, సర్పంచ్ తాటి పూర్ణచందర్‌రావు, ఎడారి రమేష్‌లు నరసింహ మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి



పినపాక: మాట్లాడుతున్న రవి



అశ్వాపురం: మాట్లాడుతున్న భూలక్ష్మి,



మణుగూరుటౌన్: నివాళి అర్పిస్తున్న బీఎస్పీ నాయకులు,



మణుగూరురూరల్‌లో ...

పినపాక: బాలికల చదువు కోసం పరితపించిన సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఐలాపురంలోని మినీగురుకులంలో యూటీఎఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, మహిళా ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.రవి, బి.విజయ, రాందాస్, బి.రాజు, యస్.వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, వి.వీరస్వామి, బి.నందా, వీరమ్మ, కె.సుబ్బలక్ష్మి, రామకోటమ్మ, ప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

అశ్వాపురం: సావిత్రీబాయి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని మల్లెలమడుగు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం కే.భూలక్ష్మి అన్నారు. సావిత్రిబాయి187వ జయంతిని టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మల్లెలమడుగు హైస్కూల్‌లో జయంతి సభ నిర్వహించారు. ఆమె మాట్లాడారు. టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.రాజులు, కమిటీ ప్రతినిధులు బీ.ఐలయ్య, ఎస్.రాజశేఖర్, బీ.వెంకన్న, ఎం.సత్యనారాయణ, డీ.కోట్యా పాల్గొన్నారు.

మణుగూరు: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీఎస్‌యూటీఎఫ్) మణుగూరు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను కళాశాల ప్రిన్సిపాల్ సులోచనా రాణి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చావా రవి హాజరయ్యారు. మండల విద్యాశాఖాధికారి డోలి శ్రీనివాస్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పావని, పీజీ హెచ్ఎం యోగితావేణి, నాగశ్రీ, సుధారాణి, సావిత్రి, లూథియా, స్వరూపారాణి, కారం సీతారామయ్య, నిట్టా రాంబాబు, కటుకూరి జగదీశ్వర్‌రెడి పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీఎస్పీ ఇన్‌చార్జ్ పాక వెంకటేశ్వర్లు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల అనిల్, బి.నవజీవన్, జయరాజ్, అరవింద్, సాయికుమార్, సందీప తదితరులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన భారత దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల రీజినల్ కోఆర్డినేటర్ ఎస్‌కె బుర్హాన్ పిలుపునిచ్చారు. బుధవారం మణుగూరు డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆయన ప్రసంగించారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే స్వాలంబన సాధించగలరన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టిమాజీజోంగ్రే, సూపరింటెండ్ కృష్ణ, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ దావులూరి వెంకటేష్, అధ్యాపకులు ఎండీ సాధిక్, పీటర్, నాగేశ్వరరావు, సతీష్, శ్రీనివాస్, కిరణ్, అనిల్, రాంబాబు, బోజన్న, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇల్లెందురూరల్: ర్యాలీని ప్రారంభిస్తున్న మడత రమ



టేకులపల్లి: నివాళులర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మన దేశ తొలి ఉపాధ్యాయురాలికి ఘన నివాళి



టేకులపల్లి: ఎంపీడీఓ కార్యాలయంలో వేడుక దృశ్యం



టేకులపల్లి: సన్మానం అందుకున్న ఉపాధ్యాయినులు

ఇల్లెందురూరల్:

''మన దేశ తొట్టతొలి ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే. ఒక్క ఉపాధ్యాయినులకే కాదు.. యావన్మంది ప్రజలకు ఆమె ఆదర్శమూర్తి, మార్గదర్శి'' అని, మున్సిపల్ చైర్‌పర్సన్ మడత రమ నివాళులర్పించారు. సావిత్రి భాయి పూలే 186వ జయంతి వేడుకలు బుధవారం నియోజకవర్గవ్యాపితంగా జరిగాయి. పట్టణంలోని 24 ఏరియాలోగల ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినుల ర్యాలీని ఆమె ప్రారంభించారు. కొత్త బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. అంబేద్కర్ విగ్రహానికి రమ పూలమాలలు వేశారు. ఆమె మాట్లాడుతూ.. ''ఆడ పిల్లలకు చదువు తప్పనిసరని ఆలోచించిన మొదటి మహిళ సావిత్రి భాయి పూలే. దీనిని ఆమె తన ఇంటి నుంచే ప్రారంభించారు'' అన్నారు. సావిత్రి భాయి, జ్యోతిరావు పూలే దంపతుల సేవలు చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, స్వేరోస్ ఇల్లెందు, పినపాక నియోజకవర్గాల అధ్యక్షులు అంబాల రవి, గద్దల సాంబ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు: స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో జరిగిన వేడుకలో హెచ్‌ఎం రాకం శ్యాంబాబు, ఉపాధ్యాయులు ఎస్.పూర్ణచందర్‌రావు, విజయ, నీల, వినోద, కుసుమ, వెంకటేష్, రాంప్రసాద్, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందుఅర్బన్: పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకలో చిత్ర పటానికి హెచ్‌ఎం నిర్మలారాణి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయినులను సన్మానించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సుధాకర్, రవి వర్మ, గౌస్, నారాయణరెడ్డి, మల్లేశ్వర్‌రావు పాల్గొన్నారు

టేకులపల్లి: జాతీయ మహిళా ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలలో కె.నాగలక్ష్మి అధ్యక్షతన జయంతి సభ జరిగింది. జెడ్పీటీసీ సభ్యుడు లక్కినేని సురేందర్, వేదిక జిల్లా కన్వీనర్ జానకి, ఉపాధ్యాయునులు సిహెచ్.మాధవి, ఎస్.ఉషశ్రీ, ఎం.రమాదేవి, పి.అమృతమ్మ, వి.ఉషారాణి, బి.విజయ, వాసం వరలక్ష్మి, ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కల్పన, అధ్యాపకులు జానకీదేవి, రామకోటేశ్వరి, సుమలత, పొట్టెమ్మ, జ్యోతి, పార్వతి, సంతు, లక్ష్మి, విజయనిర్మల, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కిషోర్ సింగ్, నాయకులు రామకృష్ణరాజు, రవి, శంకర్, కృష్ణ, పాండురాజు తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయినిలను నిర్వాహకులు సన్మానించారు.

ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన వేడుకలో ఎంపీడీఓ ఘంటా వరప్రసాద్, అధికారులు, సిబ్బంది టి.మురళి, మాధవ్, దండ్యాల రామారావు, గొర్ల ముత్యాలరావు, ఊకే వసంతరావు, నరేశ్, లక్ష్మి తదతరులు పాల్గొన్నారు.

ముత్యాలంపాడు ఉన్నత పాఠశాలలో పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో హెచ్‌ఎం విజయ్‌బాబు, నాయకులు మోతీలాల్, విజయనిర్మల, అపర్ణ, ఆశాబేగం, లక్ష్మి, జాషువా, బాలాజి, రాంప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లెందు: మాట్లాడుతున్న పూర్ణచందర్‌రావు



ఇల్లెందురూరల్: ర్యాలీ ముందు భాగాన పూలే దంపతుల వేషధారణతో చిన్నారులు



వెండితెర



తెలుగు

హలో: శ్రీ సీతారామ 70 ఎంఎం ఏ/సీ (9059602828), 11.00, 2.00, 6.00, 9.00.

ఎంసీఏ: కళాంజలి 70 ఎంఎం ఏ/సీ (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00, 9.00.

2 కంట్రీస్: లలిత్ కళామందిర్ 70 ఎంఎం (ఇల్లెందు 98850 61620), 11.00, 2.00, 6.00. 9.00.





భక్తజన సందోహం నడుమ అమ్మలను గుట్ట పైకి ఊరేగింపుగా తీసుకెళుతున్న పూజారులు

అమ్మల రాకతో భక్తుల పరవశం



ఊరేగింపులో యువత ఆనందోత్సాహం



అమ్మలను ప్రతిష్ఠిస్తున్న దృశ్యం



గద్దెల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

టేకులపల్లి:

మండలంలోని బోడు గ్రామంలో అమ్మలు (సమ్మక్క, సారలమ్మ) కొలువుదీరడంతో భక్తులు పరవశించారు. అమ్మల దీవెనల కోసం ఎక్కడెక్కడి నుంచో తరలివచ్చారు. పూనకంతో ఊగిపోయారు. నృత్యాలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. బోడు గ్రామంలోని ఉన్నత పాఠశాల పక్కనగల గుట్ట పైకి బుధవారం అమ్మవారి రాకతో సందడి కనిపించింది. సమ్మక్క, సారలమ్మ ప్రతిరూపాలను భక్తి శ్రద్ధలతో ఊరేగింపుగా గుట్ట పైకి తీసుకెళ్లి ప్రతిష్ఠించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. అన్న-తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గుట్ట ప్రాంతమంతా భక్తజన సంద్రంగా మారింది.



మంత్రులకు శుభాకాంక్షలు

ఇల్లెందు: నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావుకు, కేటీఆర్‌కు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మడత వెంకట్‌గౌడ్ బుధవారం హైదరాబాద్‌లో శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందించారు. ఇల్లెందు నియోజకవర్గ పురోగతి, రానున్న కాలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, అవసరమయ్యే నిధులు తదితరాంశాలను మంత్రులకు వివరించారు. ఇల్లెందు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మంత్రులు హామీ ఇచ్చారు.

వైద్యశాలను కొనసాగించాలి

ఇల్లెందుఅర్బన్: 21 ఇన్‌క్లైన్ గని ఉన్నంతవరకు ఏరియా వైద్యశాలను కొనసాగించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు కనకరాజు డిమాండ్ చేశారు. వైద్యశాలను బుధవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. ఏరియా వైద్యశాల ఎత్తివేతకు యాజమాన్యం కుట్ర పన్నుతోందని విమర్శించారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం

టేకులపల్లి: ఏజెన్సీలోని గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ తెలంగాణ ఏజెన్సీ గౌడు (గౌడ) హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్రా సర్వేశ్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తహసీల్దారుకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు.

'లంబాడ ఉపాధ్యాయుడు మాకొద్దు'

టేకులపల్లి: 'లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయుడు మాకొద్దు. ఆయన పని చేస్తున్న పాఠశాలకు మా పిల్లలను పంపించం'' అంటూ, మండలంంలోని బేతంపూడి పంచాయతీ రోళ్ళపాడు గ్రామస్తులు బుధవారం తీర్మానించారు. ఇక్కడ వందకు పైగా ఇళ్లున్నాయి. అందరూ ఆదివాసీలే. ఇక్కడి ప్రాథమిక పాఠశాలలో 23మంది ఆదివాసీ బాలబాలికలు చదువుతున్నారు. లంబాడ సామాజిక వర్గానికి చెందిన ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారు. లంబాడ, ఆదివాసీ వర్గాల మధ్య వివాదం నేపథ్యంలో ఈ గ్రామస్తులంతా బుధవారం సమావేశమయ్యారు. ''లంబాడ ఉపాధ్యాయుడు మాకొద్దు. ఆయన పనిచేస్తున్న పాఠశాలకు మా పిల్లలను పంపించం. ఆ ఉపాధ్యాయుడిని ఇక్కడి నుంచి పంపించివేయాలి'' అని తీర్మానించారు. పిల్లలను పాఠశాల నుంచి తీసుకెళ్లారు. తీర్మాన ప్రతిని కలెక్టర్‌కు పంపనున్నట్టు చెప్పారు.

సమావేశంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పి.భీమయ్య, సిహెచ్.లక్ష్మీనారాయణ, ఎం.అప్పారావు, రామస్వామి, రాధాకృష్ణ, సిహెచ్.శ్రీనివాస్, కె.భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణపై నాన్చుతున్న కేంద్ర ప్రభుత్వం

ఇల్లెందు: ఎస్సీ వర్గీకరణను తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం నాన్చుతున్నదని తెలంగాణ మాదిగ జేఏసీ కన్వీనర్ కొడారి ధీరజ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వర్గీకరణకు రెండేళ్ల క్రితం సుముఖత వ్యక్తం చేసి, ఇప్పుడు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వర్గీకరణ డిమాండుతో ఈ నెల 6,7,8 తేదీల్లో నియోజకవర్గ, ఆర్డీఓ, జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం..!



ఇల్లెందు 21 ఏరియా జెడ్పీ ఉన్నత పాఠశాల 1997–98 బ్యాచ్ విద్యార్థులు 50మంది బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక రామప్పలో బుధవారం కలుసుకున్నారు. రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. మధురానును భూతులను నెమరేసుకున్నారు.

Zone Guide


18వ తేదీ వరకు 144 సెక్షన్

ఇల్లెందురూరల్: ఇల్లెందు పట్టణం, మండల పరిసర ప్రాంతాల్లో గురువారం నుంచి ఈ నెల 18వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఇల్లెందు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సారంగపాణి తెలిపారు. బుధవారం రాత్రి ఇల్లెందు పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పట్టణంలో 144 సెక్షన్ విధించిన కారణంగా రోడ్లపై ముగ్గురికన్నా ఎక్కువ మంది కలిసి నడవడంగానీ, మాట్లాడటంగానీ, సభ–సమావేశం నిర్వహించడంగానీ చేయకూడదని చెప్పారు. దీనిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.


చర్చలు వాయిదా

టేకులపల్లి: టేకులపల్లి టిప్పర్ ఓనర్స్ అసోసియేషన్, ఉమ్మడి జిల్లా మోటార్ వర్కర్స్ యూనియన్ మధ్య వేతనాలపై బుధవారం చర్చలు ఈ నెల 5వ తేదీకి వాయిదా పడ్డాయి. యూనియన్ రాష్ట్ర నాయకుడు రాసుద్దీన్ ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. టిప్పర్ ఓనర్స్ కార్యాలయంలో ఏర్పాటైన ఈ చర్చల్లో ఓనర్ల తరపున అధ్యక్షుడు లక్కినేని సురేందర్, యూనియన్ తరపున మల్లికార్జున్‌రావు, మారుతీరావు పాల్గొన్నట్టు పేర్కొన్నారు. ఓనర్లంతా రాకపోవడంతో వాయిదా పడిందని వివరించారు.

గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి



చదువులొచ్చే..



వైరా: విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు అనేక నూతన పద్ధతులు అందుబాటులోకి వస్తున్నాయి. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కొంగొత్త విధానాలు ఆవిష్కృతమవుతున్నాయి. బోధనలో ఆధునిక పోకడలకు దీటుగా కొత్త పరిజ్ఞానంతో పాఠాలు చెప్పేందుకు, మరింత మెరుగు పరిచేందుకు కొత్త కొత్త యాప్స్ రూపొందుతున్నాయి. పిల్లలకు ఆధునిక పద్ధతుల్లో బోధన అందించే దిశగా సర్వశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఆధ్వర్యంలో యాప్‌ను రూపొందించారు. ఈ–లెర్నింగ్ పేరిట స్మార్ట్‌ఫోన్‌లోని ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుంటే..ఉన్నత పాఠశాల స్థాయిలోపు విద్యార్థులకు ఉపయోగపడే అనేక వీడియోలు ఇందులో ఉంటాయి. 1నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో గణితం, ఈవీఎస్, 6–10వ తరగతి వరకు తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో అన్ని సబ్జెక్టులతో పాటు వృత్తి, విద్యా కోర్సులు (టైలరింగ్, చిత్రలేఖనం, ఎలక్ట్రికల్ వర్క్స్, మొబైల్ రిపేరింగ్, కార్పెంటరీ, ప్లంబింగ్) తదితరాలను నేర్చుకునే వీడియోలను పొందుపరిచారు. 10వ తరగతి లోపు విద్యార్థులకు సంబంధించిన అన్ని పాఠ్యాంశాలు తేలికగా అర్థమయ్యేలా వీడియోల రూపంలో పొందుపరిచారు. ఒత్తం 2,507 క్లిప్పింగ్‌లు ఉన్నాయి. పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి గేయాలు, ఆంగ్లమాధ్యమ పాఠ్యాంశాలను పొందుపరిచారు. గతంలో వీటి కోసం వివిధ వెబ్‌సైట్‌లను సందర్శించాల్సి వచ్చేది. తల్లిదండ్రులు కూడా ఈ యాప్‌ను ఉపయోగించి ఇంటి వద్దనే పిల్లలకు పలు విషయాలను నేర్పించవచ్చు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉపయోగపడే గేయాలు, నీతి కథలు కూడా ఇందులో అందుబాటులో ఉన్నాయి. పరీక్షలకు సిద్ధమమ్యే వారు ఉపయుక్తంగా ఉండేలా తీర్చిదిద్దారు.



నేర్చుకునే అంశాలు ఇలా..

- కంప్యూటర్ ఎంఎస్ ఆఫీస్
- గణితం, ఆంగ్లం పాఠాలు
- వివిధ సబ్జెక్టులపై విశ్లేషణలు
- ఆర్ట్, క్రాఫ్ట్ విభాగంలో గృహాలంకరణ
- బహుమతి వస్తువులు తయారీ
- గ్రీటింగ్, ఫినాయిల్, సబ్బులు,
- కొవ్వొత్తుల రూపకల్పన
- పేపర్ ప్లేట్ల తయారీ



*చీరలంటే మగువలకు ఎంతిష్టమో..*మరి సరికొత్త డిజైనర్ శారీలు, బ్లౌజులయితే.. అబ్బా ఎంత బాగున్నాయోనని మనసు పారేసుకుంటారు. ముత్యాలు, పూసలు, రంగు రాళ్లతో ఎంతో ఓర్పుతో తీర్చిదిద్ది కుట్టిన వస్త్రం కట్టుకుంటే ఆ అందమే వేరని ఆనందంగా చెబుతున్నారు నేటి మహిళామణులు. పెళ్లిళ్లు, శుభకార్యాలప్పుడు వీటితోనే ప్రత్యేకత వస్తుందని ముచ్చటపడుతున్నారు. లక్నో నుంచి వచ్చి కొత్తగూడెంలో ఈ డిజైన్ పనితో పలువురు ఉపాధి పొందుతూ..సరికొత్త శైలిలో రూపొందిస్తూ ఆకట్టుకుంటున్నారు.



ఆకట్టుకునేలా..

మగ్గంపై చీరలు, జాకెట్ల డిజైన్లకు మంచి ఆదరణ



రంగురాళ్లతో నెమలిపింఛం డిజైన్





పూర్తిగా ముత్యాలు, చమ్కీల బ్లౌజ్



రంగుల వస్త్రాలతో బంజార డిజైన్ జాకెట్

చుంచుపల్లి:

మొన్నటి దాకా ఎంబ్రాయిడరీ పని చేయించిన చీరలు, జాకెట్లను ఆదరించిన మహిళలు..ఇప్పుడు మగ్గం వర్క్ బ్లౌజ్‌ల వైపు ఆకర్షితులవుతున్నారు. కొత్తగూడెం పట్టణంలో ఈ పనికి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నో ప్రాంతానికి చెందిన వారు మగ్గంపని నైపుణ్యం కలిగి ఉండడంతో వారిని పిలిపించి బ్లౌజ్ సెంటర్ల వారు డిజైన్లు వేయిస్తున్నారు. డిజైనర్లకు దినసరి వేతనం, పీస్ వర్క్‌లాగా పనులను అప్పగించి మహిళలకు కావాల్సిన డిజైన్లను వారికి తగ్గ ధరల్లో వేస్తుంటారు. ఇళ్లలో టైలరింగ్ చేసేవారు సైతం బ్లౌజులపై వివిధ రకాల డిజైన్లను వేయించి అందిస్తున్నారంటే ట్రెండ్ ఏ మేరకు విస్తరించిందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా శుభకార్యాలు, పెళ్లిళ్లు, పండగ సందర్భాల్లో మగ్గం వర్క్‌కు మంచి గిరాకీ ఉంటోంది. ప్రత్యేకంగా కనిపించేందుకు ఆకర్షణీయమైన డిజైన్లు వేయించుకునేందుకు ఎంత ఖర్చుకైనా మహిళలు నేడు వెనకాడట్లేదు. మగ్గంపై వస్త్రాన్ని అమర్చుకుని చిన్న స్ప్రింగ్‌లు, ముత్యాలు, పూసలు, వివిధ రకాల రంగు రాళ్లతో కావాల్సిన విధంగా డిజైన్లను తీర్చిదిద్దుతారు. బ్లౌజుపై మగ్గం వర్క్ వేయాలంటే మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అలా తయారైన వస్త్రాన్ని ధరించేందుకు వీలుగా బ్లౌజ్ కుట్టాలంటే మరో వారం రోజులు పడుతుంది. మగ్గం వర్క్ డిజైన్‌ను బట్టి రూ.500 నుంచి రూ.10,000 వరకు ఖర్చవుతుంది. ఇక టైలర్లు దీనిని కుట్టేందుకు రూ.300 నుంచి రూ.1,000 వరకు తీసుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే చీర ఖరీదుకంటేబ్లౌజుకు అయ్యే ఖర్చు ఎక్కువగాఉంటుంది.

ఇది చాలా ప్రత్యేకం..



ఫంక్షన్లలో ప్రత్యేకంగా కనిపించాలంటే కట్టుకున్న చీరతోపాటుగా బ్లౌజ్ కూడా ఆకర్షణీయంగా ఉండాలి. వివిధ రకాల డిజైన్లు, మోడళ్లతో వెళ్లినప్పుడు కలిగే ఆనందం చెప్పలేం. అందువల్ల ఖర్చుకు వెనకాడం. ప్రస్తుతం మగ్గం వర్క్ ట్రెండ్ బాగా కొనసాగుతోంది.
– పి.విజయ, గృహిణి

డిమాండ్ ఉంది..



ప్రస్తుతం మగ్గం వర్క్‌కు బాగా డిమాండ్ ఉంటోంది. చిన్నా, పెద్ద తేడా లేకుండా మగ్గం వర్క్ వస్త్రాలపైనే ఆసక్తి చూపుతున్నారు. వివాహ శుభకార్యాల సమయాల్లో వీటినే ఎక్కువగా ధరిస్తున్నారు. ఈ చీరలు ఎంతో అందంగా కనిపిస్తుంటాయి.
– ఎం.సరిత, టైలర్, కొత్తగూడెం

నాకెంతో ఇష్టం..



చీరలు, బ్లౌజులపై ప్రస్తుతం ఎక్కువగా మగ్గం వర్క్ పనితనం కనిపిస్తోంది. ఈ శారీలు, బౌజులు చాలా అందంగా ఉంటాయి. అందుకే ఇవంటే నాకెంతో ఇష్టం. యువతులు లంగా, ఓణీలపై కూడా ఈ డిజైన్లను వేయిస్తున్నారు.
– లక్ష్మీప్రియ, కొత్తగూడెం

జాకెట్ డిజైన్లే ఎక్కువ..



మహిళలు మగ్గం వర్క్ డిజైన్లను ఎక్కువగా వేయించుకుంటున్నారు. చీరల కంటే జాకెట్లంటేనే ఇష్టపడుతున్నారు. ధర డిజైన్‌ను బట్టి ఉంటోంది. ముఖ్యంగా ఫంక్షన్ల సమయాల్లో ఈ డిజైన్ దుస్తులు కట్టుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు.
– సీహెచ్.సరిత, డిజైనర్





చీరలు, బ్లౌజ్ వస్త్రాలపై చమ్కీ, రంగురాళ్ల డిజైన్లు వేస్తున్న లక్నో డిజైనర్లు

నువ్వా.. నేనా

నేడు ఫైనల్స్



పోటాపోటీగా ఆడుతున్న క్రీడాకారులు

ఖమ్మంస్పోర్ట్స్: తెలంగాణ రాష్ట్రస్థాయి నాలుగో సీనియర్ బాస్కెట్‌బాల్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. బుధవారం రెండో రోజు మ్యాచ్‌ల్లో క్వార్టర్ ఫైనల్స్‌లో తలపడగా తమ ప్రత్యర్థులపై విజయం సాధించి రంగారెడ్డి, హైదరాబాద్ వరంగల్ సెమీస్ దశకు చేరాయి. పురుషులు, మహిళల మ్యాచ్‌లు జోరుగా కొనసాగుతుండడంతో క్రీడాభిమానులు ఆసక్తికరంగా తిలకించారు. పెవిలియన్ గ్రౌండ్‌లో కళకళాలాడుతుండగా, సర్దార్ పటేల్ స్టేడియంలో నూతనోత్తేజంతో క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుంటున్నారు. క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పించారు. లీగ్ మ్యాచ్‌లు తుదిదశకు చేరడంతో గురువారం నుంచి సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వహకులు తెలిపారు.

పురుషుల విభాగంలో..

వరంగల్–నల్లగొండపై 45–32 స్కోరు తేడాతో గెలిచింది. హైదరాబాద్– మహబూబ్‌నగర్‌పై 98–38 స్కోరు తేడాతో, కరీంనగర్–మెదక్‌పై 71–26 స్కోరు తేడాతో, నిజామాబాద్–నల్లగొండపై 44–37 స్కోరు తేడాతో, రంగారెడ్డి– వరంగల్‌పై 92–74 స్కోరుతేడాతో, హైదరాబాద్–ఖమ్మంపై 75– 26 స్కోరు తేడాతో, రంగారెడ్డి–నిజామాబాద్‌పై 81–30 స్కోరు తేడాతో, వరంగల్– మెదక్ పై 56–43 తేడాతో గెలుపొందాయి.

మహిళల విభాగంలో..

మహబూబ్‌నగర్ – నల్లగొండపై 38–16 స్కోరు తేడాతో గెలిచింది. రంగారెడ్డి–నిజామాబాద్‌పై 33–06 స్కోరు తేడాతో, మెదక్–కరీంనగర్‌పై 38–21 స్కోరు తేడాతో, కరీంనగర్ –వరంగల్‌పై 37–18 స్కోరు తేడాతో రంగారెడ్డి –ఖమ్మంపై 73–42 స్కోరు తేడాతో, మెదక్ –వరంగల్‌పై 33–19 స్కోరు తేడాతో, ఖమ్మం –నిజామాబాద్‌పై 45–13 స్కోరుతేడాతో, ఖమ్మం–కరీంనగర్‌పై 48–47 స్కోరు తేడాతో, హైదరాబాబాద్–మహబూబ్‌నగర్–53–11 స్కోరు తేడాతో, హైదరాబాద్–నల్లొగొండ పై 40–08 స్కోరు తేడాతో వరుస విజయాలు సాధించాయి.





వరంగల్- మెదక్ జట్ల మ్యాచ్